ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 30TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 240 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 30 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 240 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## స్లీపర్ బస్సు ప్రమాదాలపై ఆందోళన

- ఆ బస్సులను తక్షణం పక్కన పెట్టేయండి
- రాష్ట్రాలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశం

న్యూఢిల్లీ,నవంబరు29 (అక్షరం న్యూస్)

ఇటీవల స్లీపర్ బస్సుల కారణంగా జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ రంగంలోకి దిగింది. నిబంధనలకు

➢ 2వ పేజిలో..

## స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో భారీ మోసం

**ముఠాను అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు**




హైదరాబాద్,నవంబరు29(అక్షరం న్యూస్)

స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో భారీ మోసాలకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ముంబయిలో ఇద్దరిని అరెస్టు చేయగా.. వారిలో ప్రధాన నిందితుడు రవికుమార్‌తో పాటు మ్యూల్ బ్యాంక్ అకౌంట్లు సమకూరుస్తున్న శివేంద్ర అశోక్ సింగ్ ఉన్నారు. హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి ట్రేడింగ్ పేరుతో రూ.12.30 లక్షలు మోసం చేసినట్లు సమాచారం. నిందితులపై దేశవ్యాప్తంగా 12 కేసులు ఉన్నట్లు గుర్తించారు. నిందితుల విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వీరిని వలపన్ని పట్టుకున్నారు.

## ఢిల్లీ పేలుడు నిందుతలకు మరో పదిరోజుల జ్యుడిషియల్ కస్టడీ

న్యూఢిల్లీ,నవంబరు29 ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితులైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథెర్, డాక్టర్ సహీన్ సయీద్, ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగాయ్‌లకు 10 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పాటియాలా హౌస్ కోర్టు శనివారంనాడు ఆదేశించింది. ఇంతకుముందు విధించిన 10 రోజుల కస్టడీ శనివారంతో ముగియడంతో ఈ నలుగురిని కోర్టు ముందు హాజరుపరిచారు. జమ్మూకశ్మీర్ పోలీసులు వెలుగులోకి తీసుకువచ్చిన 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్'కు సంబంధించి ఇంతవరకూ ఏడుగురికి పైగా అనుమానితులను అరెస్టు చేసారు. ఈ వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌కు నేరుగా ఢిల్లీ పేలుడుతో సంబంధం ఉందని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఆత్మహుతి పేలుడుకు సంబంధించిన ఆధారాలతో వివిధ రాష్ట్రాల్లో సోదాలు జరుపుతున్నామని, దాడిలో ప్రమేయమున్న వారిని గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో దర్యాప్తు సాగిస్తున్నామని ఎన్ఐఏ తెలిపింది. కాగా, డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి అ÷-దదెకు తీసుకున్న రెండు నివాసాలను కూడా ఢిల్లీ పోలీసులు తాజాగా గుర్తించారు. తప్పుడు సమాచారం ఇచ్చి ఆ ఇళ్లను చాలాకాలంగా గనయి వాడుకుంటున్నాడు. తాను మాజీ సర్పెంచ్‌ననీ, పండ్ల వ్యాపారం చేయాలనుకుంటున్నానని ఆ ఇంటి యజమానికి గనయి చెప్పినట్టు, ఏప్రిల్ నుంచి జూలై వరకూ నెలసరి అ÷-దదెగా రూ.8,000 చొప్పున చెల్లించినట్టు గుర్తించారు. అ ప్రాంతానికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే అల్-ఫలా యూనివర్సిటీ ఉంది. అరెస్టు ముందు వరకూ అందులోనే గనయి పనిచేశాడు.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

- స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్,నవంబరు29 (అక్షరం న్యూస్)

గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన

➢ మిగతా 2వ పేజిలో..



## 1నుంచి పార్లమెంట్ శీతాకా సమావేశాలు

**రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ**

న్యూఢిల్లీ,నవంబరు29 పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు

➢ మిగతా 2వ పేజిలో..

## రేవంత్ సొంతూరులో సర్పంచ్ ఏకగ్రీవం

**పోటీచేసే వారి నుంచి ఒకరిని ఎన్నుకోవాలని నిర్ణయం**

కొడంగల్,నవంబరు29(అక్షరం న్యూస్)

సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లె సర్పంచ్ ఏకగ్రీవమైంది.. ఎస్సీకి రిజర్వ్ అయిన కొండారెడ్డిపల్లె సర్పంచ్ పదవికి 15 మంది పోటీ పడ్డారు. చివరికి సర్పంచ్ ఎన్నికను గ్రామ పెద్దలు ఏకగ్రీవం చేశారు.. 15 మందిలో ఒకరి పేరును సీల్డ్ కవర్‌లో ప్రకటించనున్నారు. ఎవరి పేరు వచ్చినా గ్రామం మొత్తం సమిష్టిగా ఆ నిర్ణయాన్ని గౌరవించాలనేది గ్రామ నాయకత్వం అభిప్రాయంగా చెబుతున్నారు. మరోవైపు.. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు నేటితో పూర్తయ్యింది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తుండగా శుక్రవారం సర్పంచి పదవులకు 4,901 నామినేషన్లు వచ్చాయి. దీంతో మొత్తం

➢ మిగతా 2వ పేజిలో..

## శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

- వరదలకు ఇప్పటికే 123మంది మృతి
- మరికొందరి ఆచూకీ గల్లంతు
- దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన



కొలంబో,నవంబరు29 ((అక్షరం న్యూస్)

దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా.. అనేక మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శ్రీలంక ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమమంతటా అత్యవసర

➢ మిగతా 2వ పేజిలో..

## భూములు అమ్ముకునే కుట్ర


- గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ వ్యాపారం
- సిఎం రేవంత్‌పై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ ఆరోపణలు

సిద్దిపేట,నవంబరు29 గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములు అమ్ముకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం రియల్ వ్యాపరమం కోసమే ఈ సమ్మిట్ అని ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి

➢ మిగతా 2వ పేజిలో..

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

- అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం
- ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు
- అనుమానం ఉటే 1930కు ఫిర్యాదు చేయాలి
- ప్రజలను అప్రమత్తం చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్



హైదరాబాద్,నవంబరు29(అక్షరం న్యూస్) డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కొరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్ చేసే మోసగాళ్లు, మనీ లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోదయ్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యంగా పోలీసులు

➢ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో రాజకీయ కోలాహలం




**ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు**

హైదరాబాద్,నవంబరు29 తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ పక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల

➢ మిగతా 2వ పేజిలో..

# 1నుంచి పార్లమెంట్ శీతాకా సమావేశాలు

➤ మొదటి పేజీ తరువాయి

శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్‌తో సహా ఢిల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కాగా, ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ జాబితా, అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి. దీనికి సంబంధించిన విపక్ష నేత రాహుల్ ఇప్పటికే ప్రకటన చేశారు.

# తెలంగాణలో రాజకీయ కోలాహలం

➤ మొదటి పేజీ తరువాయి

పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు. డిసెంబర్ 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి వార్డు సభ్యులు, సర్పంచుల ఫలితాలను వెల్లడిస్తారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

➤ మొదటి పేజీ తరువాయి

హెచ్చరించారు. ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్ చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్‌ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్‌లైన్‌ద్వారా మాత్రమే ధృవీకరించాలి. మెసేజ్లు, స్క్రీన్‌షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి మోసాలు ఎదురైనపుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలని లేదా ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజా అప్డేట్ల కోసం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ అధికారిక సోషల్ మీడియా పేజీలను,ఖాతాలను ఫాలో కావాలని చెప్పారు. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న కొద్దీ మోసగాళ్ల పద్ధతులు కూడా అధునాతనంగా మారుతున్నాయి. ఒక్క ఫోన్ కాల్, ఒక్క మెసేజ్ కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దారుణం

## వెంటనే క్షమాపణలు చెప్పాలి: ఎమ్మెల్యే అనిరుధ్

హైదరాబాద్,నవంబరు29 కోనసీమపై తెలంగాణ నాయకుల దిష్టి పడిందని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అనడం తప్పు మాత్రమే కాదు, దారుణమని మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఎప్పుడూ మేము ఆంధ్రప్రదేశ్ సంక్షేమానికే మద్దతు ఇచ్చామని, రెండు రాష్ట్రాలు సౌహార్దంతో అభివృద్ధి చెందాలని కోరుకుంటామన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర విభజన అడ్డుపడిందంటే మాత్రం ఊరుకోమన్నారు. పవన్ కళ్యాణ్ వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల గురించి, తెలంగాణ ప్రాంతం గురించి తప్పుగా మాట్లాడితే సహించబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు కోట్లు రూపాయల స్కామ్ చేసిన సందర్భాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో వారి భరతం పడతామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. పవన్ కళ్యాణ్‌కు తెలంగాణలో అభిమానులు ఉన్నారని, ఆయన సినిమాలను తెలంగాణ ప్రజలు ఎప్పుడూ బహిష్కరించ లేదని గుర్తుచేశారు. ప్రజల మధ్య విభేదాలు రేకెత్తించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు.

# ఆత్మత్యాగం చేసిన వారికన్నా మీరు గొప్పా?

- శ్రీకాంతచారి ఆత్మత్యాగం గుర్తుకు రావడం లేదు
- గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్యలను ఎందుకు విస్మరించారు
- కెటిఆర్ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

హైదరాబాద్,నవంబరు29 తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్షను పెద్దదని చెప్పుకోవడం సరైందా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన దీక్ష నిజంగా ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసని, ఆ దీక్షను మహోన్నతంగా చూపించడానికి బీఆర్ఎస్ ప్రయత్నం చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాన్ రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య వంటి అమరవీరుల త్యాగాలు ఎంత గొప్పవో గుర్తు చేశారు. అలాంటి త్యాగాలను పక్కన పెట్టి కేసీఆర్ దీక్షను ప్రోత్సహించడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ నాటకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు చూపుతున్న గౌరవం ప్రత్యేకమని, కేసీఆర్ మాత్రం ఉద్యమకారులను జైల్లో పెట్టిన చరిత్ర కలిగి ఉన్నాడని దయాకర్ అన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని, ఆయన పాలన మానవతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేసీఆర్ దీక్షపై విమర్శలు చేస్తే కేటీఆర్ ఎందుకు అంత అసహనం చూపుతున్నాడని దయాకర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో పనిచేసిన కాలంలో తెలంగాణ కోసం చిన్నారెడ్డి సంతకాల సేకరణలో మహేష్ గౌడ్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. సాగరహారం రోజున కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారని కూడా ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై దయాకర్ ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. కాంగ్రెస్ విలీనానికి కేసీఆర్ అవకాశవాద రాజకీయాల వల్లే అడ్డుపడ్డాడని, మిలియన్ మార్చ్‌ను కూడా వ్యతిరేకించాడని తెలిపారు. గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్య వంటి ఉద్యమకారులు కేసీఆర్‌కు నచ్చరని అన్నారు. ఉద్యమ సమయంలో మరణించిన శ్రీకాంతాచారిని బీఆర్ఎస్ గుర్తు చేసుకోవడం లేదని ఎత్తి చూపారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పడిందని కేసీఆర్ అనేకసార్లు చెప్పినా, అదే సోనియా గాంధీని తర్వాత అవమాని ంచడం అతని స్వభావానికి నిదర్శనమని దయాకర్ చెప్పారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను చంపడానికి కేసీఆర్ ప్రయత్నించాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యి సోనియా గాంధీకి తెలంగాణ బహుమతి ఇచ్చారని, బీఆర్ఎస్‌గా మారిన రోజే కేసీఆర్ పార్టీలో తెలంగాణ ఆత్మ చనిపోయిందని విమర్శించారు. అందె శ్రీ అంత్యక్రియల సందర్భంగా రేవంత్ రెడ్డి చూపిన మానవత్వం అందరిని ఆకట్టుకుందని అన్నారు.కేటీఆర్ రాజీవ్ గాంధీపై వ్యాఖ్యలు చేస్తే సహించబోమని దయాకర్ హెచ్చరించారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో 420 ముద్ర వేసుకున్న నాయకులు మాత్రమే మిగిలారని, సర్పంచ్ ఎన్నికల్లో సెంటిమెంట్ కోసం హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం పేరిట రాష్ట్రాన్ని దోచుకున్నవారు బీఆర్ఎస్ నాయకులేనని వ్యాఖ్యానించారు.

# సర్పంచ్ పదవికి పోటీలో మాజీ మావోయిస్ట్

## శివంగలపల్లి సర్పంచ్ స్థానానికి పోటీకి సిద్ధం

రాజన్నసిరిసిల్ల,నవంబరు29 తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి మాజీ మావోయిస్టు నేత జ్యోతి బరిలోకి దిగుతున్నారు. మావోయిస్టు పార్టీలో 19 సంవత్సరాలుగా పనిచేసి ప్రజా సమస్యల పోరాటానికి కృషి చేశానని, 2023 సంవత్సరంలో సంవత్సరంలో లొంగిపోయిన అనంతరం, గ్రామంలో ప్రజల సమస్యలపై దృష్టి సాధించినట్లు తెలిపారు. మూడేళ్ల క్రితం లొంగి పోయిన మాజీ మావోయిస్టు నేరెళ్ల జ్యోతి సర్పంచిగా పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా శివంగలపల్లికి చెందిన నేరెళ్ల జ్యోతి 2005లో దళ సభ్యురాలిగా చేరారు. కోనరావుపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాలలో 2001లో పదో తరగతి చదివిన జ్యోతి.. 19 ఏళ్ల ప్రస్థానంలో జిల్లా కమిటీ సభ్యురాలి స్థాయికి చేరారు. రాష్ట్ర ప్రెస్ ఇన్ ఛార్జిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2023లో అనారోగ్య కారణాలతో కరీంనగర్ ఎస్పీ సుబ్బారాయుడు ముందు లొంగిపోయారు. ప్రస్తుతం గ్రామంలోనే ఉంటున్న జ్యోతి పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో శివంగలపల్లి సర్పంచ్ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు. ప్రజాసేవ చేసే అవకాశం కోసం సర్పంచి పోటీలో నిల బడినట్లు జ్యోతి తెలిపారు.

# రేవంత్ సొంతూరులో సర్పంచ్ ఏకగ్రీవం

➤ మొదటి పేజీ తరువాయి

నామపత్రాల సంఖ్య 8,198కి చేరింది. అటు మొన్న, నిన్న కలిపి వార్డు సభ్యులకు 11,502 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. తొలి విడతలో 4,236 సర్పంచ్, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబర్ 3. డిసెంబర్ 11న మొదటి దశ ఎన్నికలు జరుగుతాయి. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుంది, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

➤ మొదటి పేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# భూములు అమ్ముకునే కుట్ర

➤ మొదటి పేజీ తరువాయి

సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అని వివరించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు.'తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సీఎం కేసీఆర్ పోరాడారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి మూర్ఖంగా మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ దీక్ష ఫలితమే. మిలియన్ మార్చ్ మా వంతు.. మిలియన్‌ల కొద్దీ డబ్బు మూటలు కట్టి ఢిల్లీకి పంపుడు కాంగ్రెస్ వంతు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డికి కోదండ రామ్ దగ్గర అయ్యారు. మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్. కృష్ణానది నీళ్ల పంపకంపై ఆంధ్రప్రదేశ్.. తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచేలా ట్రైబ్యునల్ ముందు మూడు రోజులుగా వాదిస్తుంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఈ విషయంపై మాట్లాడటం లేదు. తెలంగాణ రాష్ట్ర మూడు కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచాలని చూడొద్దు. తెలంగాణ రావడంతోనే మన రాష్ట్రం పచ్చని మాగాణిగా మారి పంటలు పండుతున్నాయి. రాష్ట్రం ఉన్నంత కాలం కేసీఆర్ పోరాట చరిత్ర ఉంటుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం దీక్ష దివస్ జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమకారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు నాయకులు. అంతకుముందు దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుంచి పొన్నాల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఉద్యమ స్ఫూర్తి పైలాన్‌ను తిరిగి ఆవిష్కరించారు.

# స్లీపర్ బస్సు ప్రమాదాలపై ఆందోళన

➤ మొదటి పేజీ తరువాయి


విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను తక్షణం పక్కనపెట్టేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్‌హెచ్ఆర్సీ మార్గదర్శకాల ప్రకారం.. ఏఐఎస్:052, ఏఐఎస్:119 నిబంధనల మేరకు వాహనాలు ఉండేలా రిజిస్ట్రేషన్, రెన్యూవల్ సమయంలో చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి. బస్-బాడీ బిల్డింగ్ సంస్థలు, వాహనాల ఆపరేటర్లు నిబంధనలను అతిక్రమించకుండా కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. వాహనాల భద్రతకు సంబంధించి సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు (సీఐఆర్టీ) మార్గదర్శకాలను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అమలు చేయాలి. ఎమర్జెన్సీ సమయాల్లో అడ్డంకిగా మారే అవకాశం ఉన్న బస్సులోపలి ఏర్పాట్లను తొలగించాలి. అవసరమైన మేరకు బస్సులను రికాల్ చేసి మార్పులు చేసేలా మార్గదర్శకాలు జారీ చేయాలి. మోటార్ వాహన చట్టం, ఏఐఎస్ ప్రమాణాల ఉల్లంఘనలకు బస్సు తయారీదారులతో పాటు అధికారులు కూడా బాధ్యులు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాద ఘటనల్లో బాధితులకు సహాయం, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి.ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్ఆర్సీ వద్ద ఫిర్యాదు దాఖలైంది. నిబంధనల అతిక్రమణ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఇది జీవించే హక్కు ఉల్లంఘనేనని తెలిపారు. దీంతో.. ప్రమాదానికి గల కారణాలపై అధ్యయనం నిర్వహించాలని సీఐఆర్టీని ఎన్‌హెచ్ఆర్సీ ఆదేశించింది.

# శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

పరిస్థితిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాను 123 మందికి పైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీశాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతో మంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయనియని తెలిపింది. 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ తెలిపారు. పోలీసులు, అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నా యన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.

# రాయల్ బేకరీ పై చర్యలు తీసుకోవాలి.

- **తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 29/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రాయల్ బ్రేక్స్ పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము అందజ్జేశారు. ఈ సందర్భంగ్గా రామ్ము మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణంలోని శ్రీరామ హాస్పిటల్ పక్కకు రాయల్ బ్రేక్స్ పేరుతో నడుస్తున్న బేకరీ ఎలాంటి మ్యానుఫ్యాక్చరింగ్ అనుమతులు లేకుండా కేక్స్, పప్స్, బ్రెడ్స్, మరియు బిస్కెట్స్ తయారు చేస్తున్న అన్నారు. రాయల్ బ్రేక్స్ పై గతంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయగా తనిఖీలు చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ బేకరీలో కాలం చెల్లిన కెమికల్స్ గుర్తించినారు అని అన్నారు. కాలం చెల్లిన కెమికల్స్ ను అక్కడే పారబోసి ఇట్లాంటి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి మ్యానుఫ్యాక్చరింగ్ లేని బేకరీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.

# భద్రాచలం సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన సభ్యులు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 29/ అక్షరం న్యూస్ :

పట్టణంలోని 3 రోజులకు గాను 20 వార్డులకు 98 నామినేషన్లు నమోదు కాగా.అత్యల్పంగా 10వ వార్డులో 2 నామినేషన్లు నమోదు కాగా.... అత్యధికంగా 14వ వార్డులో 10 నామినేషన్ లు దాఖలు అయ్యాయి....మొదట రెండు రోజులు 28 నామినేషన్లు నమోదు కాగా....చివరి రోజు అత్యధికంగా 70 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు..


# పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

- **డెక్కా నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ. టి.ఎన్. జి ఓ అధ్యక్ష కార్యదర్శులు**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 29 /అక్షరం న్యూస్: స్థానిక టి. ఎన్. జి. ఓ కార్యాలయంలో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఈరోజు మొక్కలు నాటడం జరిగింది. భద్రాచలం పట్టణంలో గత 14 సంవత్సరాలనుండి గ్రీన్ భద్రాద్రి చేస్తున్న కార్యక్రమాలు వెల కట్టలేనివని, పర్యావరణం కాపాడటానికి మనమందరం కృషి చేయాలని,విరివిగా మొక్కలు నాటి, కాలుష్యాన్ని తొలగించి, మంచి వాతావరణం కల్పించవలసిన భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, లేకపోతే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవని, ఈ సంవత్సరం గ్రీన్ భద్రాద్రి తొలి మహిళా అధ్యక్షురాలుశ్రీమతి చిట్టే లలిత భద్రాచలం పట్టణం లో విశేషం గా మొక్కలు నాటుతూ మంచి కార్యక్రమాలు చేస్తుండటం అభినందనీయం అని టి. ఎన్. జి. వో. అధ్యక్ష కార్యదర్శులు డెక్కా నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, గ్రీన్ భద్రాద్రి పూర్వ అధ్యక్షులు గోళ్ళ భూపతిరావు,గౌతమి రామకృష్ణారెడ్డి, గాలి రామ్ మోహన్ రావు, గ్రీన్ భద్రాద్రి కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, టి. ఎన్. జి. వో. నాయకులు పడిగ నరసింహారావు ప్రమోద్ కుమార్ కిరణ్ శ్రీనివాస్ రామకృష్ణ సాదిక్ పాషా వెంకటేష్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డ్ కు నామినేషన్ వేసిన ఇమ్మడిశెట్టి శ్రీ కన్య శివరాం



జనగామ జిల్లా/రఘునాథ పల్లి/(అక్షరం న్యూస్) నవంబర్29 :రఘునాథపల్లి మండల కేంద్రంలోని 02వార్డు సభ్యులుగా ఇమ్మడిశెట్టి శ్రీకన్య శివరాం శనివారం నామినేషన్ దాఖలుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రఘునాథపల్లిలోని రెండో వార్డు అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# అవినీతి కాంగ్రెస్ మతోన్మాద బిజెపి కూటములను ఓడించాలి..

- **నీతిమంతామైన పాలన కోసం సిపిఐ ఎం బిఆర్ఎస్ జిడిపి ల కూటమిని గెలిపించాలి.**
- **సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**
- **భద్రాచలం పట్టణానన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తాం.**
- **కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ**
- **అమరవీరుల స్ఫూర్తితో నిస్వార్థ పాలన అందిస్తాం**
- **సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి నర్సారెడ్డి**
- **ప్రజా ప్రదర్శన నిర్వహించి నామినేషన్ పత్రాలు సమర్పించిన సిపిఐఎం, బీఆర్ఎస్, జిడిపి కూటమి.**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 29/ అక్షరం న్యూస్ :

అవినీతి కాంగ్రెస్ మతోన్మాద బిజెపి అపవిత్ర పొత్తులతో కూడిన కూటములను చిత్తుచిత్తుగా ఓడించి ప్రజా సంక్షేమం కోసం జత కట్టిన సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి కూటమి అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి భద్రాచల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్థూపాల వద్ద అమరజీవి సున్నం రాజయ్య కుంజ బుజ్జి స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి బిఆర్ఎస్ కన్వీనర్ సునీల్ అధ్యక్షతన జరిగిన సభలో ఏజే రమేష్ మాట్లాడారు. పుష్కర కాలం తర్వాత భద్రాచలం పంచాయతీకి జరుగుతున్న ఎన్నికలలో నీతివంతమైన పాలన కోసం బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని స్పష్టం చేశారు. రెండుగా చీలిపోయిన కాంగ్రెస్ గ్రూపులలో ఎవరు అసలు ఎవరు నకిలీ యో ఆ పార్టీ కార్యకర్తలకు కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని కేవలం అవినీతి సంపాదన కోసమే కాంగ్రెస్ పార్టీలోని గ్రూపులు గా కట్టి పాకులాడుతున్నారు తప్ప ప్రజా సంక్షేమం కోసం ఏమాత్రం ఆలోచించడం లేదని అన్నారు. మతం పేరుతో కులం పేరుతో దేశాన్ని విభజించాలని చూస్తున్న బిజెపి వంటి మతోన్మాద పార్టీలకు భద్రాచలంలో చోటు లేదని రానున్న పంచాయతీ ఎన్నికలలో మతోన్మాద బిజెపి అవినీతి కాంగ్రెస్ కి పట్టణ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## భద్రాచల పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తాం

సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ

సిపిఐఎం జిడిపి పార్టీల మద్దతుతో పట్టణ ప్రజల ఆశీర్వాదంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిచి భద్రాచలం సర్పంచిగా పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తానని సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ తెలిపారు. రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో అవినీతి రాజ్యమేలిందని అక్రమ ఇసుక వ్యాపారం తప్ప స్థానిక శాసన సభ్యులు చేసింది ఏమీ లేదని ఆయన ఆరోపించారు. భద్రాచలం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రచించి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. రామాలయ అభివృద్ధితోపాటు భద్రాచల పట్టణాన్ని ముంపు నుండి కాపాడుకునేందుకు కరకట్ట పునర్ నిర్మాణ పనులకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అమరవీరుల స్ఫూర్తితో నిస్వార్థ పాలనను అందిస్తాం

సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి

భద్రాచలం శాసనసభ్యులుగా పనిచేసి ఏ ఒక్క అవినీతి మరక లేకుండా నిజాయితీ పాలన అందించిన అమరవీరులు కుంజా బుజ్జి సున్నం రాజయ్య స్ఫూర్తితో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలో అవినీతి రహిత పాలనను అందిస్తామని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి స్పష్టం చేశారు. సిపిఐ ఎం ప్రజా ప్రతినిధులు ఉన్న కాలంలోనే భద్రాచలం పట్టణానికి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల మంచినీటి ట్యాంకులు నిర్మించబడ్డాయని ఏడేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని కేవలం ఇసుక అక్రమ రవాణా తప్ప వారు చేసిన అభివృద్ధి ఏమీ లేదని నర్సారెడ్డి విమర్శించారు. కుల మతాలకు అతీతంగా కలిసి ఉండే భద్రాచలం పట్టణంలో మతోన్మాద బిజెపికి స్థానం లేదని విభజన రాజకీయాలు చేసే మతోన్మాద కూటమిని ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం అభ్యర్థులు బండారు శరత్ బాబు ఎర్రంశెట్టి వెంకటరామారావు సున్నం గంగ కుంజ శ్రీనివాస్ రావు ఇరపఅనసూయ తో పాటు టిఆర్ఎస్ నాయకులు ప్రమోద్ కుమార్ తుమ్మలపల్లి ధనేశ్వరరావు రామకృష్ణ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేలు సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు లీలావతి జ్యోతి అజయ్ కుమార్ కొలగాని రమేష్ చుక్క మాధవరావు తదితరులు పాల్గొన్నారు



# బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన కృష్ణ పటేల్ రౌత్వార్



మద్నూర్ / నవంబర్ 29 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ పత్రిక రిపోర్టర్ కృష్ణ పటేల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. కృష్ణ పటేల్ తో పాటు అయన అభిమానులు యువకులు కూడా బి. ఆర్. ఎస్. పార్టీలో చేరడం జరిగింది. రౌత్వార్ కృష్ణ పటేల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, గ్రామ సంక్షేమం కొరకు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆదేశాలు ఇస్తే స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో కుటుంబ సభ్యుల నుండి ఒక్కరు బరిలో ఉండటం జరుగుతుందని తెలిపారు. మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ బీసి – మహిళకు రిజర్వ్ కావడం జరిగింది. మద్నూర్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ క్యాడర్ బలంగా ఉండటం తో సర్పంచ్ ఎన్నికలు, ప్రచారం రాసావత్తరంగా మారడం ఖాయం గా కనబడుతుంది. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, కృష్ణ పటేల్ రౌత్వార్, మండల అధ్యక్షుడు బస్నీ పటేల్, ప్రధాన కార్యదర్శి గోవింద్, మద్నూర్ మాజీ సర్పంచ్ ధరస్వార్ సురేష్, సూసైటీ మాజీ చైర్మన్ విజయ్ పాకల్ వార్, మైనారిటీ నాయకుడు సుల్తాన్, కంచిన్ హన్మాండ్లు, కంచిన్ రవి, సుధీర్ వాగ్మారె, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మెనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



మెనూర్ గా్ామంలో కాంగెెస్ పారీ కార్ఽకరల సమావేశం

మద్నూర్ /నవంబర్ 29 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విట్టల్ గురూజీ ( మాజీ సర్పంచ్ ), గ్రామ పార్టీ అధ్యక్ష్యుడు మారేపల్లి గంగారాం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశం ఏర్పార్చడం జరిగింది. శనివారం రోజున విట్టల్ గురూజీ గృహంలో స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున అన్ని వర్గాల వారి యొక్క సూచనలు, సలహాలు తీస్కొని ముక్కామటిగా అభ్యర్థి జంషెడ్ వార్ అశోక్ పటేల్ ను ప్రతిపదించడం జరిగింది. అందరు కలిసి ఎన్నికల ప్రచారం లో కాంగ్రెస్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, జుక్కల్ నియోజక వర్గం ఎమ్మెల్యే కాంతారావు పరుస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి తెలియ జేసీ కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబెట్టినటువంటి అభ్యర్థి అశోక్ పటేల్ అతని ప్యానల్ ను అఖండ మెజారిటీతో గెలుపు కోసం కృషి చేయడం జరుగుతుందని విట్టల్ గురూజీ సమావేశ కార్యకర్తల సమక్షంలో తెలియ జెశారు. అధికారం లో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి ఉండటం తో ఎన్నుకోబడ్డ అభ్యర్థి గ్రామ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే కాంతారావు ద్వారా నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధి చేస్కోవడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఎమ్మెల్యే కాంతారావు కేవలం మెనూర్ గ్రామానికి 60లక్షల నిధుల ద్వారా సిసి రోడ్డు మార్గాలను ఏర్పర్చి గ్రామ ప్రజలకు, కాలనీ వాసులకు సౌకర్యాలు కల్పించడం జరిగింది. మెనూర్ గ్రామంలో నూతన రేషన్ కార్డులు, 35 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి గ్రామ వాసులకు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధిస్తే గ్రామం మరింత అభివృద్ధి తో పాటు గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో నిలబడనున్న జంషెడ్ వార్ అశోక్ పటేల్ కు గ్రామంలో మంచి సంబంధాలు ఉండటం తో అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదంతో గెలుపు అవకాశం పుష్కలంగా ఉన్నాయి. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 29:

అప్పుల బాధతో కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఆం(ధతం డాలో శనివారం చోటుచేసుకుంది. మాలోతు రమేష్ (39) అనే రైతు తనకున్న 9 గుంటల వ్యవసాయ భూమితో పాటు నర్మెటకు చెందిన మత్త రవి వద్ద నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకోని వ్యవసాయం చేస్తున్నాడు. ఆనారోగ్య సమస్యలతో వ్యవసాయం సక్రమంగా చేయకపోవడం వల్ల రూ.10 లక్షల వరకు అప్పులు అయ్యాయి. అప్పులు ఏ విధంగా తీర్చాలని బాధపడుతూ ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.పురుగుల మందు తాగిన విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు రమేష్ ను జనగామ జిల్లా ఆస్పత్రికి తరలిం చగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నట్లు ఎస్ఐ డి. నరేష్ తెలిపారు.

## ఓటు హక్కు వినియోగంపై కళాజాత



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 29:

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం లాంటిదని..అలాంటి ఓటును డబ్బు,మద్యం..చీర సారెకు అమ్ముడుపోకుండా స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించ కోవాల్సిన అవశ్యకత గురించి మండలంలోని నిడిగొండలో కళాజాత ప్రదర్శన ద్వారా కళాకారులు శనివారం అవగాహన కల్పించారు. కలెక్టర్ సారధ్యంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ ఓ పల్లవి సూచనల మేరకు నిర్వహించిన కళాజాతకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, గట్రగళ్ల సంజీవ, బానోతు గణేష్. కారుపోతుల సోమయ్య, కేమిడి కనకరాజు, అనపర్తి స్వప్న, చంద్రశేఖర్, పన్నీరు కనకరాజు, రంజాన్ బి తదితరులు పాల్గొన్నారు.

## కుందనపల్లి యాష్ పాండ్ లో.. గ్రామస్తులకు అన్యాయం జరిగినా స్పందించని ఎమ్మెల్యే

- అంతరార్థం ఏంటి... హరీష్ రెడ్డి




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బూడిద దందాతో వందల కోట్లు స్కాం చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను తమ పార్టీ వారే చీదరించుకునే పరిస్థితి వచ్చిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీపీసీ బూడిద చెరువు టెండర్ కుందనపల్లి గ్రామస్తులకు వస్తే.. వారిని బూడిద తీసుకోకుండా ఎమ్మెల్యే తన అనుచరులతో బెదిరించి అడ్డుకొని, దాన్ని శాంతిభద్రతల సమస్యగా చిత్రీకరించి, అందులోకి అంతర్గాం ఎస్సైని లాగారన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి స్వయంగా ఆరోపించడం జరిగిందన్నారు. కుందనపల్లి గ్రామస్తులు బూడిద టెండర్ దక్కించుకొని బూడిద తీసుకుంటే ఎస్సైకి ఏమి నొప్పి అంటూ హరీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో బూడిద చెరువును ఆ గ్రామస్తులకే అప్పగిస్తామని చెప్పి, ఇప్పుడు ఎమ్మెల్యే అయిన తర్వాత ఇలాంటి పనులేమిటని ప్రశ్నించారు. అలాగే రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ రావడాన్ని హర్షిస్తున్నామని, కానీ ఆ పనుల్లో అవినీతి జరిగే ఆస్కారం ఉందనేది తమ వాదన అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం చేసినప్పుడు ఒక్క మెగావాట్ కు 8 కోట్లు ఉంటే ఇప్పుడు 16 కోట్లు అంటే రెండింతలయ్యిందని, ఇందులో ఎంత అవినీతి జరుగనుందో.. అందులో ఎమ్మెల్యే వాటా ఎంతో బహిర్గతం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో సొంత పార్టీ ఎంపీకి ప్రోటోకాల్ పాటించకుండా ఇక్కడి ప్రజాప్రతినిధులే అవమాన పరుస్తున్నారని ఎద్దేవా చేశారు. ముందుగా సొంత పార్టీ ఎంపీకి గౌరవం ఇవ్వడం నేర్చుకోండని హితవుపలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక మాఫియాకు అలవాటుపడి గుంపుల వద్ద చెక్ డ్యామ్ నే జిలిటిన్ స్టిక్స్ తో పేల్చి వేశారని, దాన్ని సందర్శించడానికి వెళ్ళిన స్థానిక నాయకులు బొడ్డు రవీందర్ ను అక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించడం జరిగిందంటూ వీడియోను చూపించారు. ఇలా రాష్ట్రం మొత్తంగా దోపిడీయే పనిగా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు ఐత శివ కుమార్, రమణా రెడ్డి, రవి నాయక్, బక్కి కిషన్, మెరుగు చంద్రమొగిలి, జాహిద్ పాషా, కృష్ణ స్వామి, అనుముల కళావతి, పర్స స్వాతి, రామస్వామి, అల్లి గణేష్, బొట్ల పోషం, బూరుగు వంశీక్రిష్ణ, అతహరుద్దీన్, ఉదయ్, శ్రీనివాస్ రావు, సిగిరి రాము, నడిపల్లి సాయి, షరీఫ్, తిరుమల్, గొర్రె శంకర్, నర్సింగ్, కొండ సురేష్, అనిల్, పొయిల రవి, శ్యామ్, ప్రవీణ్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లి సర్పంచ్ గా నామినేషన్ వేసిన నీలం వనమాల





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)నవంబర్ 29:

రఘునాథపల్లి గ్రామసర్పంచ్ గా కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా నీలం వనమాల నామినేషన్ వేశారు. శనివారం రఘునా థపల్లి గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు. మహిళలతో కలిసి భారీగా ర్యాలీగా వెళ్లి నామినే షన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమం కోరే ఏకైక పార్టీ అని ప్రజల మద్దతుతో ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈగ్రామానికి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సేవ చేసే అవకాశం రిజర్వేషన్ ద్వారా కలిగినందుకు గ్రామ, ప్రజలందరికీ, యువకులకు, మహిళలకు. విద్యావంతులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలు అందరు కూడా మంచి మనసుతో ఆదరించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదించగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాతోపాటు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ మారి కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ బాషా మియా, వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సీఎం పర్యటనకు అవసరమైన అనుమతులు, ఏర్పాట్లు నేటి కల్లా పూర్తిచేయాలీ





- చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్
- ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాలీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ/ నవంబర్ 29 /అక్షరం న్యూస్: చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లను నేటి కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఓసి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ ఉంటుందని, హెలిపాడ్ పరిసరాల్లో గ్రీన్ రూమ్ వాహనం, భద్రతా చర్యలు, పరిశుభ్రత వంటి అంశాలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టేట్ చాంబర్ వద్ద కూడా పరిశుభ్రతను నిర్ధారించి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ శిలాఫలకం వద్దకు చేరుకునే వివిఐపీల రవాణా కోసం మినీ బస్సులు ఏర్పాటు చేసి, ఈ ప్రక్రియను పాల్వంచ తాసిల్దార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. శిలాఫలకం వద్ద పూల అలంకరణ, గ్రీన్ మ్యాట్ ఏర్పాట్లు, వీఐపీల ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

### సీఎం పర్యటన దృశ్యా భద్రతా చర్యలు కట్టుదిట్టం

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకుగాను భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్టు వివరించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం మొత్తం ప్రోటోకాల్‌కు పూర్తిస్థాయిలో అనుగుణంగా సాగేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని విభాగాల సమన్వయంతో బలమైన భద్రతా ప్రణాళికను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సీఎం కాన్వాయ్ ఆగే ప్రతి స్థలం, మార్గమధ్య ప్రాంతాలు, సభా ప్రాంగణం, శిలాఫలకం వద్ద ఏర్పాటు చేసిన వేదికల వద్ద సిబ్బందిని తగిన బందోబస్తుతో మోహరించామని వివరించారు. అలాగే వీఐపీల రాకపోకలకు సంబంధించిన ప్రత్యేక వాహన పాసులు, వాహనాల నిల్వ, ప్రవేశ నియంత్రణ, గేటు నిర్వహణ వంటి అంశాలను ఖచ్చితమైన పరిశీలనతో అమలు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఇంటెలిజెన్స్ వింగ్, ట్రాఫిక్ వింగ్, లా అండ్ ఆర్డర్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయనున్నాయని చెప్పారు. సభకు భారీగా వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే ప్రణాళిక చేసినట్టు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ టి పి సి హరిహర దేవాలయంలో రేపు మహా పడిపూజ మహోత్సవం

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్




డిసెంబర్ 1 సోమవారం రోజున ఎన్ టి పి సి, పి టి ఎస్ వైకుంఠపురం హరి హర దేవాలయ ప్రాంగణం లోని శ్రీఅయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ మహోత్సవము జరగనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ, కమిటీ సభ్యులు పి సంపత్ రావు, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా పందళ రాజ వంశస్తులు రాజాది రాజ శ్రీ శ్రీ శ్రీ కార్తీక తిరునాల్ సురేష్ వర్మ మహారాజ్ గారు మరియు శభరిమళ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ 2024-25 సంవత్సరం మేల్ శాంతి శ్రీశ్రీశ్రీ బ్రహ్మశ్రీ అరుణ్ కుమార్ నంబూద్రి గారు పాల్గొని వారి దివ్య కరలములచే పడిపూజా మహోత్సవం జరుపుతారు అని తెలిపారు. సోమవారం సాయంత్రం టౌన్ షిప్ హనుమాన్ దేవాలయం నుండి శోభాయాత్ర కేరళ మంగళవాయిద్యాలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగ గా జరుగుతుంది అని తెలిపారు. 7గంటలకు భజన, మహా పడిపూజా మహోత్సవం జరుగుతుంది అని వారు తెలిపారు. అష్టాభిషేకం, పుష్పాభిషేకం, శభరిమల లో జరిగే విదంగా శ్రీఅయ్యప్ప స్వామి దివ్య పదునేట్టాంబడి జరుగును అని తెలిపారు. పూజ అనంతరం పందళ రాజు వంశస్తులు మరియు మేల్ శాంతి వారితో ఆశీర్వచనం పాల్గొన్న ప్రతి అయ్యప్ప భక్తునికి ఇస్తారు అని తెలిపారు. అలాగే స్వామి వారికి అభిషేకం చేసిన కాయిన్స్ భక్తులకు వితరణ చేస్తారు అని అన్నారు. ఉత్తర తెలంగాణ లోని అయ్యప్ప భక్తులు , గురుస్వాములు ప్రతి ఒక్కరు వారి శిష్య బృందంతో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఇక్కడ గురు స్వాములు వేగోలపు ప్రభాకర్, నందకిశోర్, సాంబయ్య, శ్రీధర్, కృష్ణలు ఉన్నారు

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం


- గ్రామాల్లో బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాససత్యనారాయణ, కోమటిరెడ్డి , రామ్ గోపాల్ రెడ్డి



కరీంనగర్/ చిగురుమామిడి నవంబర్ 29 (అక్షరం న్యూస్)

గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, కరీంనగర్ జిల్లా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బాస సత్యనారాయణ,కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డిలు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న ఆశావహులతో బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ కుమార్ అధ్యక్షతన శనివారం చిగురుమామిడి మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అసలు పంచాయతీ ఎన్నికలు ఎందుకోసం జరుగుతున్నాయి,ఏం ఆశించి అభ్యర్థులను గెలిపించాలనే విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ఊరు అభివృద్ధి కావాలంటే కావాల్సిన నిధులు ఇచ్చే సత్తా ఉన్న పార్టీ ఏది..ఆ నిధులను తెచ్చే సత్తా ఉన్న నాయకుడెవరనే విషయం ప్రజలు గమనించాలని అన్నారు. ప్రజల తరఫున నిరంతరం పోరాడుతున్న పార్టీ ఏది? ఊరు సమస్యలపై నిరంతరం కొట్లాడుతున్న నాయకుడెవరని ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయని,గ్రామాల అభివృద్ధి కోసం నిధులిస్తున్నది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి పనికి పైసలు ఇచ్చింది కేంద్రమేనని,ఇంట్లో పొయ్యి వెలిగించే ఉజ్వల గ్యాస్ కనెక్షన్,తినే రేషన్ బియ్యం నుండి బయటకు వెళితే రోడ్లు,వీధి లైట్లు సహా ఆ పనులన్నింటికీ నిదులిస్తున్నది కేంద్రమేనని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100రోజులు పని కల్పించి పైసలిస్తోంది కూడా మోదీ ప్రభుత్వమేనని అన్నారు. అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, కందకాల తవ్వకాలు,ఊరికి అవసరమైన అన్ని రకాల పనులకు కేంద్రం నుంచి వచ్చే ఉపాధి హామీ (నరేగా) నిధులే సహాయ పడుతున్నాయని పేర్కొన్నారు. ఎక్కడా లేని విధంగా బండి సంజయ్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్లు,హైమాస్ట్ లైట్లు, బోర్లు, డ్రైనేజీల నిర్మాణానికి వినియోగిస్తున్నారని తెలిపారు. ఊరు బాగు కోసం వ్యాపారులు, పారిశ్రామికవేత్తలను కలిసి సీఎస్సార్ నిధులను తీసుకొచ్చి మన పిల్లలు చదువుకునే ప్రభుత్వ స్కూళ్లలో, మనం వెళ్లే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తున్నారని తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు 20వేల సైకిళ్లను అందించారని తెలిపారు. పదవ తరగతి చదివే విద్యార్థులకు,పరీక్ష ఫీజులను చెల్లించారని తెలిపారు. మోడీ గిఫ్ట్ పేరిట కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక టెక్నాలజీతో వైద్య పరికరాలు అందించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా రూపాయి ఖర్చు చేసిందా అని ప్రశ్నించారు. ఊరిని బాగు చేయడానికి ఎమ్మెల్యేలకు సొంత నిధులు ఉన్నాయా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పైసలు రాక సర్పంచులు పడ్డ బాధలు, ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు మనం చూస్తున్నామని అన్నారు. అందుకే బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,మాజీమండల అధ్యక్షులు అచ్చ రవీందర్,బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య గౌడ్,మాజీఉప సర్పంచ్ బుద్దర్తి మహేందర్ పటేల్,పన్యాల శ్రీధర్ రెడ్డి,కంది శంకర్ పటేల్,గందే చిరంజీవి,నక్క రాజేందర్, శ్యమకురా మోహన్ రెడ్డి,శమకూర మోహన్ రెడ్డి,దొంత కర్నకర్ లుతదితరులు పాల్గొన్నారు.

## ఓటిటి వేదికగా శివ విడుదల చేస్తాం: నాగ్




ఒకప్పటి కల్ట్ క్లాసిక్ 'శివ' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మరోసారి సందడి చేసిన క్రమంలో.. ఇప్పుడీ చిత్రాన్ని ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని నాగార్జున చెప్పారు. తాజాగా గోవా వేదికగా జరిగిన ఇఫి వేడుకలో ఆయన పాల్గొన్నారు. 'శివ' గురించి, ఏయన్నార్ చిత్రాల గురించి మాట్లాడారు. శివ' రీరిలీజ్ వెర్షన్ ఓటీటీలో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి . ఇప్పటికే పలు సంస్థలతో చర్చలు జరిపాం. ఎంతో కష్టపడి దీన్ని 4కే వెర్షన్‌లోకి మార్చాం. అందరూ చూసి ఎంజాయ్ చేయాలనే తపనతోనే ఓటీటీలో విడుదల చేయాలని అనుకుంటున్నాం. ఇప్పుడు గొప్ప టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. సినిమాలను 4కే లోకి ఎలా మార్చాలో అర్థమైంది. ఏఐ వచ్చిన తర్వాత ప్రతి పని సులభమైంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో మంచి సాంకేతికత అందుబాటులో ఉందని చెప్పారు.ఏయన్నార్ అలనాటి అనేక అపూర్వ సినిమాలను 4కే వెర్షన్‌లోకి మార్చాలంటే నెగెటివ్స్ లేవని చెప్పారు. అధునాతన సాంకేతిక హంగులతో ఏయన్నార్ పాత చిత్రాలను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ఉన్నా.. రైట్స్, నెగెటివ్స్ లేకపోవడంతో సాధ్యం కావట్లేదని నాగార్జున తెలిపారు. తన 100వ చిత్రం నుంచి కూడా త్వరలోనే అప్‌డేట్స్ వస్తాయని తెలిపారు. అలాగే అఖిల్ తదుపరి చిత్రం 'లెనిన్' పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

## బాలకృష్ణ మాత్రమే ఆ పాత్ర చేయగలడు




'అఖండ 2' కథ చెప్పినప్పుడు తనకు గూస్‌బంప్స్ వచ్చాయని నటుడు మురళీ మోహన్ అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ నటించిన చిత్రం 'అఖండ 2'. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో బాలకృష్ణ కాకుండా మరొకరు చేయలేరు అనిపించిందన్నారు. బాలకృష్ణ మాత్రమే ఈ పాత్ర చేయగలడని నిరూపించారని అన్నారు. పాత్ర అంత పవర్‌ఫుల్‌గా ఉందన్నారు. బాలకృష్ణతో 'అఖండ 2' చేస్తే అందరికీ పరమేశ్వరుడే కనిపించాలన్న లక్ష్యంతో బరిలోకి దిగినట్లు దర్శకుడు బోయపాటి శ్రీను అన్నారు. ఆయన దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా ముస్తాబైన చిత్రం 'అఖండ 2' హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. ఆ భగవంతుడే తనతో ఈ చిత్రం చేయించుకున్నాడని బోయపాటి అన్నారు.

## వాహనాల తనిఖీ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 29/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల దృశ్య మండల గిర్దావర్ శ్రీనివాస్ శనివారం వాహనాల తనిఖీ నిర్వ హించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పరిమితికి మించి డబ్బులు తరలిం చినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు ఎన్నికలు ప్రశాం త వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా ప్రజలు సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పోలీస్ సి బ్బంది శ్రీనివాస్ ఉన్నారు

## పోలింగ్ కేంద్రాలనుపరిశీలించిన ఎంపీడీవో తాహీరా బేగం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 29/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని పలు గ్రామాలలోపోలింగ్ కేంద్రాలను ఎం పీడీవో తాహీరాబేగం సందర్శించారు జం గమయిపల్లి మల్కాపూర్ బ్రాహ్మణపల్లి రు ద్రారంలోనిపోలింగ్ కేంద్రాలనుఎంపిఓ ప్రకా ష్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శు లతో కలిసి పరిశీలించారు పోలింగ్ కేంద్రాల లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు ఇతరత్రా వివరాలను పంచాయితీ కార్యదర్శిలను అ డిగి తెలుసుకున్నారు



## స్థానిక సర్పంచ్ ఎన్నికలముందు బీఆర్ఎస్ కు బిగ్ షాక్

- ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 29/ అక్షరంన్యూస్: స్థానిక సర్పంచ్ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగి లిందిగాంధారి మండలం ముదేలి గ్రామాని కి చెందినమహిళలుబీఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూఎమ్మెల్యే మ దన్ మోహన్ నియోజకవర్గంలోచేపట్టిన అ భివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలోకి చేరి నట్లు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్ర భుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లుఎంతో ప్రేరణనిచ్చాయనివారుపేర్కొన్నా రు ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వం లో జరుగుతున్నఅభివృద్ధిపనులు విస్తృ తంగాప్రజల జీవితాలను మార్చే విధంగా ఉన్నాయని తెలిపారు పేదలకు ఇంద్రమ్మ ఇల్లు సన్న బియ్యం ఉచిత కరెంట్ కొత్త రే షన్ కార్డుల వంటి పథకాలు ప్రతి ఒక్కరికీ చేరుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమం లోఎమ్మెల్యే వెంటకాంగ్రెస్ పార్టీ నాయకు లు కార్యకర్తలు గ్రామస్థులు ఉన్నారు

## సైనికుడికి సన్మానం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 29/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి డివిజన్ లింగంపే టమండలకేంద్రంఎక్కపల్లితండాకు చెందిన సైనికుడు మునియానాయక్ ఆపరేషన్ సిం ధూర్ లో పాల్గొన్న అనంతరం స్వగ్రామాని కి చేరుకున్న సందర్భంగా ఆయనకు ఎల్లా రెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురు మ సాయిబాబాశాలువాతో ఘనంగా సన్మా నించిఅభినందనలుతెలిపారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పాల్గొని దేశానికి సేవ చేస్తున్న యువవీరుడుని సన్మానించడం సంతోషం గా ఉందని అతను చూపిన సేవాభావం భ విష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అ న్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కెసిఆర్ తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 29/ అక్షరంన్యూస్:

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖ ర్ రావు వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏ ర్పాటు సాధ్యమైందనిఎల్లారెడ్డిమాజీ ఎమ్మె ల్యే జాజాల సురేందర్ అన్నారు శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీ క్షదివస్ కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట రం గదాంపల్లి వేదికగా నవంబర్ 29న జరిగిన దీక్ష దివస్ ప్రత్యేక స్థానం చాటుకుందనిఇది తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా ని లిచిపోయే దినమని అన్నారు తెలంగాణ వచ్చుడు కెసిఆర్ సచ్చుడోఅనే నినాదం ఇ చ్చితెలంగాణఉద్యమజ్వాలను ఉవ్వెత్తున రగిలించి కేసిఆర్ చేసిన దీక్ష ఫలించి కేంద్రం దిగివచ్చి డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రక టించిందని గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గంపగోవర్ధన్ హనుమం త్ షిండేబిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షుడు మొహ మ్మద్ ముజీబ్ ఉద్దీన్ నాగిరెడ్డిపేట మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి తది తరులు బిఆర్ఎస్ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.



## స్పిరిట్‌లో హిందీనటి కాజోల్ నటిస్తుందా?



ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుండగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రీ ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## వారణాసి టైటిల్ సమస్య ఎదుర్కొంటోందా?



ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. 2027లో రాబోతున్న ఈ సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించినప్పటి నుంచి సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'వారణాసి' అనే టైటిల్‌ను తెలుగులో గతంలోనే వేరే నిర్మాణ సంస్థ రిజిస్టర్ చేసుకున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తాజాగా ఈ టైటిల్ వివాదం పరిష్కారమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. వేరే నిర్మాణ సంస్థ కేవలం తెలుగులో మాత్రమే ఈ టైటిల్‌ను రిజిస్టర్ చేసుకోవడంతో, చిత్ర బృందం తెలుగు వెర్షన్ టైటిల్‌లో స్వల్ప మార్పు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సినిమా పలు భాషల్లో విడుదల కానున్నందున, తెలుగులో మాత్రం 'రాజమౌళి వారణాసి' అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇతర అన్ని భాషల్లో మాత్రం 'వారణాసి' అనే ఒరిజినల్ టైటిల్‌నే కొనసాగించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై చిత్ర యూనిట్ త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఖలేజా సినిమా టైంలో కూడా ఇలా టైటిల్ వివాదం ఎదుర్కోగా.. మేకర్స్ ఆలోచించి మహేశ్ ఖలేజా అనే పేరుతో విడుదల చేయగా.. వివాదం సద్దమణిగింది.

# నేడు భారత్, దక్షిణాఫ్రికా తొలి వన్డే

### రాంచీ వేదికగా జరగనున్న మొదటి మ్యాచ్

### వన్డే సిరీస్‌లో సత్తా చాటాలని భావిస్తోన్న భారత్



రాంచీ: టెస్ట్ సిరీస్‌లో ఘోరంగా ఓడిపోయి దాదాపు అయిదారు దశాబ్దాల చెత్త రికార్డులను ఖాతాలో వేసుకున్న టీమిండియా వన్డే సిరీస్‌లో సత్తా చాటాలని భావిస్తోంది. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతం గంభీర్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ కోసం రెండు జట్లు సిద్ధంగా ఉన్నాయి. వన్డే సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ నవంబర్ 30, 2025న రాంచీ వేదికలో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడనున్నాయి. టెస్ట్ సిరీస్ ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందని క్రికెట్ ప్రేమికులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అందుకు కారణంగా దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి పెద్ద ఆటగాళ్ళు జట్టులో ఉన్నారు. కనుక వన్డే సిరీస్ కోసం అభిమానులు చూస్తున్నారు. పటిష్ట టీమిండియా వన్డే సిరీస్ లో సఫారీలపై నెగ్గుతారని సంకేతాలు కనిపిస్తున్నాయి. భారత్, దక్షిణాఫ్రికా మధ్య మొదటి వన్డే రాంచీలో స్టేడియం కాంప్లెక్స్‌లో ఆదివారం నాడు జరగనుంది. అయితే స్టేడియానికి వెళ్లి చూడలేని వారు హాయిగా ఇంట్లో కూర్చుని లైవ్ స్ట్రీమింగ్, టీవీ ప్రసార ఆప్షన్లు ఉన్నాయి. వాటి గురించి క్రికెట్ అభిమానులు తెలుసుకోవాలి. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో రాణించిన సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. దీంతో అభిమానుల చూపులన్నీ వాళ్లపైనే ఉండనున్నాయి. ఈ ఇద్దరూ బ్యాటింగ్?లో రాణిస్తే, జట్టుకు భారీ స్కోర్ ఖాయం. సౌతాఫ్రికాపై విరాట్ గత రికార్డులు బాగుండడం, రోహిత్ శర్మ భీకర ఫామ్?లో ఉండడం భారత్?కు కలిసొచ్చే అంశాలు. ఇక రెగ్యులర్ కెప్టెన్ శుభమన్ గిల్, శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమయ్యారు. మహమ్మద్ షమి, బుమ్రా, సిరాజ్ లాంటి సీనియర్ పేసర్లలో ఒక్కరూ లేకుండా ఒక పెద్ద జట్టుతో భారత్ వన్డే సిరీస్ ఆడుతుండడం చాలా ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న సౌతాఫ్రికాను భారత యువ పేసర్లు ఏ మేరకు కట్టడి చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.కెప్టెన్ గిల్ గైర్హాజరులో సీనియర్ ఆటగాడు %ఖూ% రాహుల్ జట్టును నడిపించనున్నాడు. రోహిత్‌కుతో యశస్వీ జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. తర్వాత విరాట్ రానున్నాడు. తిలక్ వర్మ, రిషభ్ పంత్, %ఖూ% రాహుల్‌తో పటిష్ఠ బ్యాటింగ్ లైనప్ ఉంది. మరో సీనియర్ రవీంద్ర జడేజాకు తుది జట్టులో చోటు ఖాయం కాగా, అతడికి తోడు మరో ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్ సుందర్ లేదా నితీశ్ కుమార్ రెడ్డిని ఎంచుకునే అవకాశం ఉంది. వన్డేలేలో కెప్టెన్?గా కేఎల్ రాహుల్ రికార్డ్ మెరుగ్గానే ఉంది. ఇప్పటిదాకా 12 మ్యాచ్?ల్లో టీమ్‌ఇండియాకు రాహుల్ నాయకత్వం వహించాడు. అందులో 8 వన్డేల్లో భారత్ గెలిచింది. మరో నాలుగింట్లో ఓడింది. ఓవరాల్?గా విన్నింగ్ పర్సెంటేజీ 67 శాతంగా ఉంది.సీనియర్లకు లేకపోవడంతో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణకు తొలి వన్డేలో ఛాన్స్ దక్కే ఛాన్స్ ఉంది. మరి ఈ యువ ఆటగాళ్లు అనుభవజ్ఞులైన సఫారీ బ్యాటర్లకు ఎలా కళ్లెం వేస్తారో చూడాలి. ఒకరకంగా చెప్పాలంటే ఈ పేస్ త్రయానికి మాత్రం సౌతాఫ్రికా సిరీస్ కఠిన పరీక్ష కానుంది. టెస్టు సిరీస్ గెలిచిన ఉత్సాహంలో ఉన్న సఫారీలు వన్డే సిరీస్‌లోనూ సత్తాచాటాలని పట్టుదలతో ఉన్నారు. కెప్టెన్ బవుమా, మార్‌క్రమ్, రికిల్‌టన్, డికాక్, డేవిడ్ బ్రెవిస్, బ్రీట్జ్‌కేలతో బ్యాటింగ్ విభాగం దుర్భేద్యంగా కనిపిస్తోంది. కార్బిన్ బాష్, మార్కో యాన్సెన్ వంటి నాణ్యమైన ఆల్‌రౌండర్లు ఉండగా స్పిన్ భారం కేశవ్ మహారాజ్ మోయనున్నాడు. స్టార్ పేసర్లు రబాడా, నోకియా దూరమైన నేపథ్యంలో ఎంగిడి నేతృత్వంలోని బౌలింగ్ దళం ఎంతమేర రాణిస్తోందో చూడాలి. నెమ్మదిగా ఉండే రాంచీ పిచ్‌పై భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం లేదు. టాస్ గెలిచిన జట్టు తొలుత బౌలింగ్ తీసుకునే అవకాశం ఉంది. కాగా టీమిండియా, దక్షిణాఫ్రికా మధ్య రాంచీ వేదికగా జరగనున్న మొదటి వన్డే మ్యాచ్ జియోహాట్‌స్టార్ యాప్, జియో హాట్‌స్టార్ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేయనున్నారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఎప్పటిలాగే, మ్యాచ్‌ని చూడటానికి అభిమానులు జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ కలిగి ఉండాలి. టీవీలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ చూడాలనుకునే వారు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో మ్యాచ్ లైవ్ చూడవచ్చు. టాస్ ఆట ప్రారంభానికి 30 నిమిషాల ముందు, అంటే మధ్యాహ్నం 1:00 గంటలకు వేస్తారు. టాస్ తర్వాత భారత్, దక్షిణాఫ్రికా జట్ల ప్లేయింగ్ %శ×% ప్రకటిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు డే అండ్ నైట్ వన్డే ప్రారంభం కానుంది. వాస్తవానికి భారత్‌లో సిరీస్ కనుక ఉదయం వేళ నుంచి సాయంత్రం వరకు మ్యాచ్ ఉంటుందని ఆశించిన ఫ్యాన్సుకు నిరాశే ఎదురవుతోంది.

భారత్, దక్షిణాఫ్రికా వన్డే సిరీస్: పూర్తి స్క్వాడ్‌లు

భారత్ పూర్తి ఆటగాళ్లు- రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (కెప్టెన్), తిలక్ వర్మ, రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్

దక్షిణాఫ్రికా పూర్తి ఆటగాళ్లు - టెంబా బావుమా (కెప్టెన్), ఓట్నీల్ బార్ట్‌మన్,మాథ్యూ బ్రీట్జ్‌కే, ర్యాన్ రికెల్టన్, ఐడెన్ మార్క్రమ్, కార్బిన్ బోష్, డెవాల్డ్ బ్రెవిస్, నాంద్రే బర్గర్, క్వింటన్ డి కాక్, రూబిన్ హెర్మన్, కేశవ్ మహారాజ్, టోనీ డి జోర్జీ, మార్కో జాన్సెన్, లుంగి ఎంగిడి, ప్రెనెలాన్ సుబ్రాయెన్

# స్ట్రాంగ్ స్క్వాడ్‌ను సిద్ధం చేసిన ముంబై ఇండియన్స్

### మహిళా ప్రీమియర్ లీగ్ కోసం భారీ కసరత్తు

రెండుసార్లు మహిళా ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, మహిళా ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ కోసం ఒక స్ట్రాంగ్ స్క్వాడ్‌ను సిద్ధం చేసింది. వేలానికి ముందు ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ముంబై ఇండియన్స్, వేలంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ అమెలియా కెర్ కోసం ఏకంగా రూ.3 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించింది. పాత ఆటగాళ్లైన షబ్నిమ్ ఇస్మాయిల్, సంస్కృతి గుప్తా, సజన సజీవన్ మళ్లీ జట్టులోకి రావడంతో ముంబై జట్టు మరింత పటిష్టంగా కనిపిస్తోంది. ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీ యజమాని నీతా అంబానీ, తాము గతేడాది జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. నవంబర్ 27) జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్ వేలం గురించి మాట్లాడిన ముంబై ఇండియన్స్ సహ-యజమాని నీతా అంబానీ, వేలం రోజు చాలా ఉత్సాహంగా, కొన్నిసార్లు టెన్షన్‌గా కూడా గడిచిందని అన్నారు. 2025లో ఛాంపియన్‌గా నిలిచిన జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయడమే తమ ప్రధాన వ్యూహమని ఆమె వెల్లడించారు. కీలకమైన ఆటగాళ్లు తిరిగి జట్టులోకి రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వేలంలో అమెలియా కెర్ తిరిగి జట్టులోకి రావడం అలాగే షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్, సజన సజీవన్, సంస్కృతి గుప్తా వంటి నలుగురు భారతీయ ప్లేయర్లు మళ్లీ రావడం ముంబై ఇండియన్స్‌కు పెద్ద బలం అని ఆమె అన్నారు. అంతేకాకుండా రాహిలా ఫిర్దౌస్, నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ వంటి యువ ప్రతిభావంతులతో పాటు, పూనమ్ ఖేమ్నార్, మిల్లీ ఇల్లింగ్‌వర్త్, నికోలా కేరీలను కూడా ముంబై ఇండియన్స్ ఫ్యామిలీలోకి స్వాగతించారు. ముంబై ఇండియన్స్ జట్టు ఇప్పటికే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు, నాట్ సైవర్-బ్రంట్, హేలీ మాథ్యూస్, అమన్‌జోత్ కౌర్, జి కమలిని వంటి ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. వేలంలో ఇటీవల టీ20 ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన అమెలియా కెర్, ఫాస్ట్ బౌలర్ షబ్నిమ్ ఇస్మాయిల్ తిరిగి రావడం కోర్ టీమ్‌ను మరింత పటిష్టం చేసింది. ప్రపంచ కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా న్యూఢిల్లీలో జరిగిన వేలానికి హాజరై, వేలం టేబుల్‌పై వ్యూహాలను రచించడంలో కీలక పాత్ర పోషించారు. వేలంలో తన అనుభవం గురించి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "నేను మొదట్లో కొంచెం కంగారు పడ్డాను, కానీ మేము ప్రణాళిక చేసిన విధానం, అందరి భాగస్వామ్యం నాకు చాలా బాగా నచ్చింది. నీతా అంబానీ ఎప్పుడూ జట్టుకు సపోర్టుగా ఉండి మాకు అండగా నిలుస్తారు. మా పాత సహచరులలో ఎక్కువ మందిని మేము తిరిగి పొందాము. ఇది ఆ ఆటగాళ్లపై జట్టుకు ఉన్న నమ్మకాన్ని చూపుతుంది" అని అన్నారు. ముంబై ఇండియన్స్ విజయాలలో సైకా, సజన, సంస్కృతి వంటి ఇండియన్ ప్లేయర్లు కీలక పాత్ర పోషించారు. వారు టోర్నమెంట్‌లో ఎదుగుతున్న స్టార్ ప్లేయర్‌లుగా నిలిచారు. ముంబై ఇండియన్స్ జట్టు.. అనేక ప్రపంచ కప్‌ల విజేత అయిన నికోలా కేరీ, యువ ఫాస్ట్ బౌలర్ మిల్లీ ఇల్లింగ్‌వర్త్ అనే ఆస్ట్రేలియన్ జోడీని కూడా తమ జట్టులో చేర్చుకుంది. అలాగే యంగ్ ఇండియన్ టాలెంటుకు సపోర్ట్ ఇచ్చే తమ విధానానికి అనుగుణంగా, భారతీయ ఆల్‌రౌండర్‌లు నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠలను కూడా కొనుగోలు చేసింది. వీరిద్దరూ తొలిసారి డబ్ల్యూపీఎల్ లో ఆడనున్నారు..

# అప్పులు తీర్చిన ఆపద్బాంధవుడు శ్రీవిష్ణు

### దర్శకుడు వేణు వుడుగుల ఎమోషన్

తెలంగాణ నేపథ్యంలో వాస్తవిక అంశాలతో కూడిన సినిమాలు తీసే దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వారిలలో వేణు వుడుగుల ఒకరు. నీది నాది ఒకే కథ(2018), విరాట పర్వం ఇలా తీసింది రెండు చిత్రాలే అయిన మంచి దర్శకుడిగా స్థానాన్ని నిలుపుకున్నాడు. తాజాగా అతడి నిర్మాణంలో వచ్చిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం సూపర్‌హిట్‌ను అందుకుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వేణు ఉడుగుల మాట్లాడుతూ.. తన మొదటి సినిమా హీరో శ్రీవిష్ణు చేసిన సహాయాన్ని గుర్తు చేసుకుని ఇటీవల భావోద్వేగానికి లోనయ్యారు. శ్రీవిష్ణు కథానాయకుడిగా వేణు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'నీది నాది ఒకే కథ' (2018). ఈ సినిమా సమయంలో తన ఆర్థిక ఇబ్బందుల గురించి వేణు తాజాగా మాట్లాడుతూ.. నా మొదటి సినిమా ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు, నేను కొన్ని తీవ్రమైన ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నాను. అప్పులు చాలా ఉండేవి. ఒకరోజు నన్ను శ్రీవిష్ణు చూసి ఎందుకు మీరు ఇలా ఉంటారు ఎప్పుడు ఏదో బాధతో అని అడిగాడు. ఏమైన అప్పులు ఉన్నాయా అంటూ తెలుసుకున్నాడు. నేను కూడా చిన్న చిన్నవే అంటూ చెప్పాను. దీంతో నా పరిస్థితి తెలుసుకున్న శ్రీ విష్ణు ఆ మరుసటిరోజే నాకున్న అప్పులన్నీ తీర్చేశాడు. ఆయనకు ఏం అవసరం ఇది చేయడానికి.. అయిన కూడా చేశాడు. ఆరోజు శ్రీవిష్ణు చేసిన సహాయాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నా సినిమాకు కేవలం హీరో మాత్రమే కాదు, నా కష్టకాలంలో నాకు అండగా నిలబడిన ఒక దైవంగా భావిస్తాను అంటూ వేణు చెప్పుకోచ్చాడు.




## కేసీఆర్ ఆమరణ దీక్షతో ఢిల్లీని వణికించిన రోజు..

- కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చాడో అంటూ దీక్షకు దిగిన రోజే దీక్షా దివాస్
- చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించాడు కేసీఆర్
- మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరు కంటి చందర్



జ్యోతినగర్ నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తల్లి తెలంగాణకు వీరతిలకం దిద్ది... తెలంగాణ నలుదిశలను ఏకం చేసి ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. అని రణగర్జన చేసిన రోజే దీక్ష దీవస్ అని మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరు కంటి చందర్ గారు అన్నారు. దీక్ష దీవాస్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ పోరాట స్ఫూర్తి మరువలేనిదిఅన్ని వర్గాలను ఒకత్తాటిపైకి తెచ్చి సకల జనుల సమ్మెతో డిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించారన్నారు.తెలంగాణ ఉద్యమకారులను ఎప్పటికీ మరువలేంచరిత్ర లో మరచిపోలేని ఈరోజు నంబర్ 29 అన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ దీక్షకు దిగిన రోజు చరిత్రలో మర్చిపోలేన్నారు.ప్రతి తెలంగాణ బిడ్డ గుర్తుంచుకోవాల్సిన రోజు దీక్షా దివాస్ అన్నారు.కేసీఆర్ అలుపెరుగని పోరాటంతోనే తెలంగాణ సిద్ధించిందనిత్యాగాల పునాదుల మీద తెలంగాణ వచ్చిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక రాస్తారోకోలు, ధర్నాలు, పోరాటాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నామనిఇప్పుడున్న కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ గాధం విజయ జనగామ కవిత సరోజినీ బాదె అంజలి చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ , బోడ్డుపల్లి శ్రీనివాస్ బుర్రి వెంకటేష్ దొమ్మేటి వాసు,జక్కుల తిరుపతి,నారాయణదాసు మారుతి నీరటీ శ్రీనివాస్ కోడి రామకృష్ణ కిరన్ జీ చింటూ యాసర్ల తిమ్షెతి ఓదేలు ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ వాగ్దానాల ఉల్లంఘనపై జర్నలిస్టుల ఆగ్రహం

- హక్కుల సాధన కోసం డిసెంబర్ 3న ఛలో హైదరాబాద్
- జర్నలిస్టుల మహాధర్నా కరపత్రాల ఆవిష్కరణ



పెద్దపల్లి టౌన్ నవంబర్ 29 అక్షరం న్యూస్

తెలంగాణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3న హైదరాబాదులో జరగనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద జర్నలిస్టులు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు రాష్ట్రం ఏర్పడ్డాక తమ సమస్యల విషయంలో ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా డిసెంబర్ 3న హైదరాబాదులోని మాసాబ్ ట్యాంక్ రాష్ట్ర సమాచార కమీషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరిగే మహాధర్నాకు జాతీయ, రాష్ట్ర,జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, క్రియాశీలక పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్, టికె.శ్రీనివాస్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, పెద్దపల్లి మండల అధ్యక్షుడు వీరమల్ల విద్యాసాగర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్ తో పాటు జిల్లా,మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంతో ప్రజల్లో చైతన్యం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లిగోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ ప్రజల్లో పోలీస్ పై నమ్మకం, భరోసా వారి భద్రత , సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపు కోసం పోలీస్ శాఖ చేపట్టిన కార్యక్రమాలు లలో భాగంగా పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ల ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం వారు గోదావరిఖని వన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విఠల్ నగర్ లో ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విఠల్ నగర్ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో, కళాబృందం సభ్యులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్, గంజాయి, చెడు వ్యసనాలు, సైబర్ మోసాలు, డయాల్ -100, మహిళా పై జరుగు నేరాలు, షీ టీమ్స్, పిల్లలు తల్లితండ్రులను వృద్ధాప్యం లో మంచిగా చూసుకోవాలని, వివిధ అంశాలను పాటలు, నాటక రూపంలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్%-%100 సేవ ఎలా స్పందిస్తుందో, బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఎంత వేగంగా పోలీస్ వారు స్పందిస్తారో తెలియజేశారు. సైబర్ నేరాల విషయంలో తాజాగా జరుగుతున్న మోసాల పద్ధతుల్ని వివరిస్తూ, బ్యాంకుల పేరుతో వచ్చే నకిలీ కాల్స్, లింకులు, ఓటీపీ మోసాల గురించి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. మోసాలకు గురైతే వెంటనే 1930 నంబరుకు సంప్రదించాలని ప్రజలకు సూచించారు. యువతలో డ్రగ్స్ వ్యసనం పెరుగుతున్న నేపథ్యంలో, డ్రగ్స్ వాడకం వల్ల మనసు, ఆరోగ్యం, భవిష్యత్తుపై పడే తీవ్ర దుష్ప్రభావాలను నాటికలు, సందేశాల ద్వారా తెలియజేశారు. గ్రామంలో ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ ఇంద్రసేన రెడ్డి తెలిపారు. భద్రతా వ్యవస్థను బలపరచడానికి, నేరా నియంత్రణ, స్వీయ రక్షణ కు సీసీ కెమెరాల ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా వివరించారు. కాలనీలు, గ్రామాలు తమ స్వీయ భద్రత కోసం కూడా కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ ఐ అనూష, స్టేషన్ సిబ్బంది, క్రైమ్ పార్టీ సిబ్బంది, బ్లూ క్లోట్స్ సిబ్బంది, కళాబృందం సభ్యులు, కాలనీ పెద్దలు, ప్రజలు యువకులు, మహిళలు పాల్గొన్నారు.




## ఎన్టీపీసీ రామగుండం, అంతర్గం పోలీస్ స్టేషన్ లను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ డీసీపీ బి. రామ్ రెడ్డి ఎన్టీపీసీ రామగుండం, అంతర్గం పోలీస్ స్టేషన్ లను శనివారం తొలి సారిగా సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరి ఖని ఏసీపీ ఎం. రమేష్ రామగుండం ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు డీసీపీ కి పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ ల పరిధిలో లోని గ్రామాలు, ఎలాంటి ఫిర్యాదులు అధికంగా నమోదవుతాయి. నేరాల నేరాల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలు, రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తుల వివరాలతో పాటు స్టేషన్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై డిసీపీ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలని, నీతి, నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు పోలీస్ పై నమ్మకం, భరోసా పెరిగేలా పనిచేయాలని, ఫిర్యాదులపై సత్వర స్పందన ఉండాలని సూచించారు.



## దశ దిశ మార్చిన దీక్షా దివస్..తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు..

- ఘనంగా దీక్ష దివాస్... పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నవంబర్ 29 దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాల్ల హరిష్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమచరిత వేల పుటల బృహత్ గ్రంథం. ఉద్యమ పథంలో కీలక పరిణామాలు, మరుపురాని సందర్భాలు కోకొల్లలు. కానీ రాష్ట్రసాధన ఉద్యమాన్ని మలుపుతిప్పి, గెలుపు వైపు నడిపించిన అరుదైన ఘట్టం.. దీక్షా దివస్! అది కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం! అది అరవై ఏండ్ల పోరాటానికి క్లైమాక్స్ ఎపిసోడ్ ఆ 11 రోజులు.. తెలంగాణ నలుదిశలను ఏకం చేసింది. 'ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో!' 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో!' అని గర్జించేంత ధైర్యం, తన ఉద్యమంపై నమ్మకం ఏ నాయకుడికి ఉంటుంది? ఒక్క కేసీఆర్‌కు తప్ప. అందుకే రాష్ట్ర సాధన కోసం రణగర్జన చేసి కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష. గల్లీ గల్లీనీ కదలించింది. ఢిల్లీని వణికించింది! 2009 నవంబర్ 29... వలస పాలనపై అంతిమ సమరానికి సన్నద్ధమైన తెలంగాణం..పోరు గడ్డపై నిలబడి తెలంగాణ తరఫున కేసీఆర్ చేసిన ఆమ 'రణం'..ఒక్క పిలుపుతో కేసీఆర్ వెంట నడిచిన తెలంగాణ



జన సైన్యం..ముక్కోటి తెలంగాణ బిడ్డల ఆకాంక్షలే ఆయన కవచం... పోరు భూమిలో మరణానికి ఎదురు వెళ్లిన కేసీఆర్ మొండి ధైర్యం....అకుంఠిత దీక్షను చూసి ఆసేతుహిమాచలం ఆశ్చర్య పోయిన వైనం....తెలంగాణ ప్రకటన రూపంలో కేసీఆర్ సాధించిన అద్భుత విజయం....తెలంగాణ స్వ రాష్ట్ర పోరాటానికి సగర్వంగా జై కొడుతూ..కేసీఆర్ అద్భుత పోరాటాన్ని స్మరించుకుంటూ....దీక్షా దివస్‌ను జరుపుకుందాం..అని తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఐత శివ కుమార్,రమణ రెడ్డి,రవి నాయక్, బక్కి కిషన్, మెరుగు చంద్రమొగిలి,జాహిద్ పాషా,కృష్ణ స్వామి, అనుముల కళావతి, పరుశ స్వాతి,రామస్వామి, అల్లి గణేష్, బోట్ల పోషం,బూరుగు వంశీక్రిష్ణ,అత్తరుదిన్, బోట్ల పోషం,ఉదయ్, శ్రీనివాస్ రావు,సిగిరి రాము,నడిపల్లి సాయి,షరీఫ్,తిరుమల్,గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్,కొండ సురేష్,అనిల్,పోయిల రవి,శ్యామ్, ప్రవీణ్, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.



# అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ బారిన పడిన వ్యక్తి

- సైబర్ క్రైమ్ బారినపడిన భాదితుడి నగదును కోల్పోకుండా కాపాడిన సైబర్ సెక్యూరిటీ అధికారులు
- బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ ను అభినందించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ అశోక్
- బ్యాంక్ అఫ్ బరోడా మేనేజర్ ను సత్కరించిన డిఎస్పీ అశోక్ , సిఐ సముద్రాల జితేందర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్ 29/అక్షరం న్యూస్ : ఆన్ లైన్ మోసగాళ్ళు పంపిణీ చేసిన ఒక మెసేజ్ రూపంలో పంపిణీ చేసిన ఇన్వెస్ట్మెంట్ యాప్ లింకును నమ్మి , యాప్ లో పెట్టుబడి పెడితే తమ డబ్బు రెండు మూడు రెట్లు అవుతాయని మాటలు నమ్మి తన సొమ్ము రెట్టింపు అవుతుందని అత్యాశతో సైబర్ క్రైమ్ బారిన పడిన వ్యక్తి సొమ్మును రికావరి చేసి బాధితుడికి అందించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ అశోక్ మరియు సిఐ సముద్రాల జితేందర్.

### నకిలీ ఇన్వెస్ట్మెంట్ యాప్లో పెట్టుబడి పెట్టీ మోసపోయి

కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి నకిలీ ఇన్వెస్ట్మెంట్ యాప్లో పెట్టుబడులు పెట్టడాన్ని గుర్తించిన బ్యాంక్ ఆఫ్ బరోడా, కొత్తగూడెం బ్రాంచ్ సిబ్బంది మరియు మేనేజర్ ఐ.నరేందర్ కొత్తగూడెం సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సమాచారం ఇవ్వడంతో, తక్షణమే స్పందించిన సైబర్ బ్యూరో సిబ్బంది బాధితుని చేరుకుని,.కౌన్సిలింగ్ నిర్వహించి, అతడు సైబర్ క్రైమ్ లో పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్న ఐదు లక్షల రూపాయలను కాపాడడం జరిగింది. బాధితునికి పది రోజుల క్రితం టెలిగ్రామ్ యాప్ లో ఇన్వెస్ట్మెంట్ కి సంబంధించి సైబర్ నేరగాళ్లు ఒక మెసేజ్ రూపంలో ఇన్వెస్ట్మెంట్ యాప్ లింకును పంపి, యాప్ లో పెట్టుబడి పెడితే తమ డబ్బు రెండు మూడు రెట్లు అవుతాయని చెప్పారు. బాధితుడు అది సైబర్ నేరస్తుల పన్నాగమని గ్రహించక, ఇవ్వబడిన లింకు ద్వారా యాప్ ను ఇన్స్టాల్ చేసుకుని, మొదట రెండు విడుతలుగా 10 వేల రూపాయలు, 20వేలు పెట్టుబడులు పెట్టడం జరిగింది.సైబర్ నేరగాళ్లు బాధితున్ని నమ్మించడం కోసం మొదటగా చెప్పినట్లుగా అతనికి రెండు విడతల్లో భాదితుని డబ్బును రెట్టింపు చేసి 20 వేల ఒకసారి, నలభై 40 వేల రూపాయలు ఒకసారి యాప్ అకౌంట్లో డిపాజిట్ చేసినారు. ఆ డబ్బును అతడు విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. సైబర్ నేరగాళ్లను ను పూర్తిగా నమ్మిన బాధితుడు ఆ తరువాత 3 లక్షల 85 వేల రూపాయలను ఆ యాప్ లో పెట్టుబడి పెట్టడం జరిగింది. పెట్టుబడి పెట్టిన బాధితులు డబ్బులకు ఏడు లక్షల రూపాయలు వచ్చినట్లుగా, వాటిని విత్ డ్రా చేసుకోవడానికి మరో ఐదు లక్షల రూపాయలు డిపాజిట్ చేసి మొత్తం 16 లక్షలు విత్ డ్రా చేసుకోవచ్చని నమ్మించారు. ఆ ఇన్వెస్ట్మెంట్ యాప్ లో సైబర్ నేరగాళ్లకు సంబంధించిన మరికొంతమంది వ్యక్తులు తమకు అట్టి ఆప్ లో ఇన్వెస్ట్మెంట్ చేయడం ద్వారా అత్యధిక లాభాలు వస్తున్నట్లు కొన్ని ఫేక్ బ్యాంక్ ట్రాన్సాక్షన్లను మెసేజ్ ల ద్వారా పోస్ట్ చేపిస్తూ బాధితుడిని నమ్మించారు. దీంతో బాధితుడు 16 లక్షలు రూపాయలు డబ్బులు వస్తాయనే అత్యాశతో, ఇంట్లో బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా,కొత్తగూడెం బ్రాంచ్లో తాకట్టు పెట్టి 05 లక్షల రూపాయలు సైబర్ నేరస్తులకు చెందిన రాజస్థాన్ బ్యాంక్ అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయడానికి అదే బ్యాంక్ అధికారులను సంప్రదించగా, అంత పెద్ద మొత్తంలో డబ్బులు వేరే రాష్ట్రానికి చెందిన అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేస్తుండడంతో అనుమానం వచ్చిన బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది, మేనేజర్ నరేందర్ కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సమాచారం అందించగా, బ్యాంకుకు చేరుకున్న సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది బాధితున్ని విచారించి జరుగుతున్న మోసాన్ని వివరించి 05 లక్షల రూపాయల నగదు ట్రాన్స్ఫర్ ను అడ్డుకోవడం జరిగింది. అంతకుముందే బాధితుడు సైబర్ నేరగాళ్లకు పంపిన 3,85,000/-రూపాయల గురించి సైబర్ క్రైమ్ నమోదు చేసి పోయిన నగదును రిఫండ్ చేసే కార్యాచరణను సైబర్ సెక్యూరిటీ అధికారులు చేపట్టారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి, తక్షణమే స్పందించిన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తగూడెం బ్రాంచ్ సిబ్బందిని, బ్రాంచ్ మేనేజర్ నరేందర్ ను కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి బి.అశోక్,సిఐ ఎస్ జితేందర్ లు ప్రత్యక్షంగా అభినందించారు.

### బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ యాప్ లలో పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి డిఎస్పీ అశోక్

ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు టెలిగ్రామ్, వాట్సప్లో, ఇంటర్నెట్ సోషల్ మీడియా యాప్,బిజినెస్ ఇన్వెస్ట్మెంట్,స్టాక్ మార్కెట్, షేర్ మార్కెట్ కి సంబంధించిన మోసపూరిత ప్రకటనలను పంపిస్తూ సైబర్ బాధితులను రెట్టింపు లాభాన్ని పొందవచ్చని అత్యాశను కల్పిస్తూ నమ్మిస్తున్నారని, ఆ విధమైన మోసాలకు బలి కావద్దని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ అశోక్ తెలిపారు. సైబర్ నేరాలలో ఎక్కువగా ఉద్యోగులు, వ్యాపారస్తులు లక్షలు, కోట్లలో పెట్టుబడులు పెట్టి మోసపోతున్నారని, సైబర్ నేరాలలో బాధితులు పోగొట్టుకుంటున్న నగదు 90 శాతం ఇలాంటి మోసాలలోనే కోల్పోతున్నారని కాబట్టి బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ యాప్ లలో పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, బిజినెస్ నిపుణులను ప్రత్యక్షంగా కలుసుకొని సలహాలు తీసుకొని, ఇన్వెస్ట్మెంట్ చేసే కంపెనీల గురించి విచారణ చేపట్టిన తర్వాత ముందుకు వెళ్లడం ద్వారా ఇలాంటి నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.

# తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రక రోజు కెసిఆర్ దీక్షా దివస్...

- **బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చారిత్రక ఘట్టం**
- **రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**



తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రక రోజు దీక్షా దివస్ ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చారిత్రక ఘట్టమని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం దీక్షా దివస్ వేడుకలు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధుకర్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ నాయకురాలు దాసరి ఉషా హాజరైయ్యారు. ఈ సందర్భంగా రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ మాట్లాడుతూ...కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో'.. 'కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్రయాత్రనా' అంటూ ఆనాడు కేసీఆర్ ఇచ్చిన నినాదం సమరనాదంగా పనిచేసి మొత్తం తెలంగాణ జాతిని ఏకం చేసిందని, 11 రోజుల పోరాటంతో తెలంగాణలో పోరాటం పోటెత్తిందన్నారు. కేసీఆర్ దీక్ష వల్లనే తెలంగాణలోని సబ్బండ వర్గాలు కలిసి వచ్చి తెలంగాణ కావాలని కొట్లాడరని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ దీక్షకు దిగివచ్చి డిసెంబర్ 9 తేదీన తెలంగాణ ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన వచ్చిందన్నారు. స్వతంత్ర సంగ్రామ పోరాటంలో సిపాయిల తిరుగుబాటు, జలియన్వాలా బాగ్, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా వంటి అనేక ముఖ్య ఘట్టాలు ఉన్నాయని.. అదే తీరుగా తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలోనూ అపూర్వమైన ఘట్టాలు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. చరిత్రను మలుపు తిప్పిన సమున్నత సందర్భాలలో కేసీఆర్ ఆమరణ దీక్ష ఒకటి అని నవంబర్ 29, 2009వ సంవత్సరం ఉద్యమ చరిత్రలో ఒక ఉజ్వల దృశ్యంగా నిలిచిపోతుందన్నారు.

తెలంగాణ కోసం కలకంటూ, తెలంగాణ జాతి కోసం తన పోరాటాన్ని ఇచ్చి సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ తెలిపారు. 1952 నుంచి కేసీఆర్ తెలంగాణ కోసం గులాబీ జెండా ఎత్తే వరకు అన్ని సందర్భాల్లోనూ కాంగ్రెస్ పార్టీతో పాటు సమైక్యవాద శక్తులు ఎక్కడికక్కడ తెలంగాణ ఉద్యమానికి చేసిన ద్రోహాలను, మోసాలను గుర్తుంచుకొని మలిదశ పోరాటంలో ఆ సవాళ్లు అన్నింటిని దాటుకుంటూ ముందుకు సాగిన మహా నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు.ఉద్యమంలో పట్టువిడుపులతో ముందుకు సాగిన కేసీఆర్ చాణక్యం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని, ఇందులో భాగంగా ఎన్నో పదవి త్యాగాలు, ఎన్నో రాజీనామాలు చేసిన పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు. తమ పార్టీ ప్రజా ప్రతినిధులు పదవులకు రాజీనామా చేస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ నేతలు పదవుల కోసం బానిస లెక్క పెదవులు మూసుకుని తెలంగాణకు విద్రోహం చేశారని తెలిపారు.



## అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాఏ.ఎల్.పి గనిలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



జ్యోతినగర్ నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఏ.ఎల్.పి గనిలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గడ్డం రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్సీ%-%ఎస్టీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆకునూరి బాలంకూస్, ఏ.ఎల్.పి గని మేనేజర్ పెంచలయ్య, గంగాధర్ రెడ్డి, శరత్, వెంటిలేషన్ ఆఫీసర్ నందిత్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ కమలాకర్, అండర్ మేనేజర్ అనిల్, శ్రీనివాస్, సామ్ సన్‌తో పాటు రిటైర్డ్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు.తదుపరి కార్యక్రమంలో ఎస్సీ%-%ఎస్టీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆకునూరి బాలంకూస్ అధికారులు మరియు ఉద్యోగులకు భారత రాజ్యాంగ గ్రంథాలను పంపిణీ చేశారు.

## పాల్వాయి వెంకటరెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 29/అక్షరం న్యూస్ :-

కాట్రపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ ఎన్నికల సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి వెంకట్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు 8 మంది అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాల్వాయి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత 40 – 50 సంవత్సరాలుగా గ్రామ ప్రజల కొరకు,ఎలాంటి పదవులకు ఆశించకుండా ఎలాంటి అక్రమాలకు అన్యాయాలకు పాల్పడకుండా నీతి న్యాయం కోసం గ్రామ అభివృద్ధి కొరకు సహకరిస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామ ప్రజల సమస్యల పట్ల నా వంతుగా స్వచ్ఛందంగా సేవ చేస్తున్నందుకు ఇన్ని సంవత్సరాలకు ఈ గ్రామానికి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సేవ చేసే అవకాశం రిజర్వేషన్ ద్వారా కలిగినందుకు గ్రామ ప్రజలందరికీ యువకులకు మహిళలకు విద్యావంతులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామ ప్రజలు అందరు కూడా మంచి మనసుతో ఆదరించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదించగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాతోపాటు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అని ఈ సందర్భంగా తెలిపారు.

## కాట్రపల్లి గ్రామన్నీ ఆదర్శ గ్రామం చేయడమే నా లక్ష్యం

- **సర్పంచ్ అభ్యర్థి గడ్డం నాగార్జున.**



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 29/అక్షరం న్యూస్:- మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం,కాట్రపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గడ్డం నాగార్జున మాట్లాడుతూలి నేను విద్యార్థి ఉద్యమాలలో 20 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన చరిత్ర నాది తెలంగాణ ఉద్యమంలో అనేక ఉద్యమాలు చేసి కాకతీయ యూనివర్సిటీ కేంద్రముగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు వరకు జైలు సైతం లెక్కచేయకుండా పోరాడి కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం ప్రస్తుతం అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాను. ఎన్ని ప్రభుత్వాలు మారిన మా గ్రామం అభివృద్ధికి నోచుకోలేదు. కాట్రపల్లి గ్రామ అభివృద్ధి మాత్రం చెందలేని పరిస్థితి ఏర్పడింది. కాట్రపల్లి గ్రామ ప్రజలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పరంగా వెనుకబడి పోయారు. అని వారన్నారు. కాట్రపల్లి గ్రామంలో యువత నిరుద్యోగం పెరిగి యువత అందరూ నిరాశకు నిష్పకు లోనవుతున్నారు. కాట్రపల్లి సర్పంచ్ గానా ఒకసారి అవకాశం ఇవ్వండి కాట్రపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా వారు పేర్కొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో పాల్గొనడానికి చిరు వ్యాపారి నిర్మల ఎంపిక





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

26, 2026 న న్యూఢిల్లీలో జరిగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొనడానికి అల్లూరు ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారి బాలసాని నిర్మల కు ప్రభుత్వ%శీ% తరపున ఆహ్వానం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ మరియు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి జల్దా అరుణ శ్రీ స్వయంగా అభినందనలు తెలిపారు.చిరు వ్యాపారిగా పి ఎం స్వనిధి పథకంలో పేరు నమోదు చేసుకొని 2020 సంవత్సరంలో మొదటి విడత ఋణం రూ. 10,000/- పొంది తన ఇంట్లో ఒక చిన్న కిరాణా దుకాణం ప్రారంభించిన ఆమె సకాలంలో ఆ రుణం తీర్చి రెండవ విడత రూ 20,000/-తో అందులోనే చీరల వ్యాపారాన్ని కూడా నిర్వహి%శీ%చడం ఆరంభించింది. వ్యాపారం విజయవంతంగా సాగుతు%శీ%డంతో ఇటీవల మూడవ విడత రుణం రూ. 50,000/- కూడా పొంది వ్యాపారాన్ని విస్తరించింది.కాగా నగదు రహిత లావాదేవీలు నిర్వహించిన వీధి వ్యాపారులకు ప్రభుత్వం అందించిన క్యాష్ బ్యాక్ ప్రోత్సాహకాన్ని కూడా సద్వినియోగం చేసుకొని అత్యధికంగా రూ. 5,340/- క్యాష్ బ్యాక్ సంపాదించింది. దీంతో జనవరి 26, 2026న న్యూఢిల్లీలో జరగనున్న ప్రతిష్టాత్మక గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తన భర్త బాలసాని రవికుమార్ గౌడ్‌తో కలిసి పాల్గొనడానికి మిషన్ డైరెక్టర్ , మెప్మా నుండి ఆహ్వానం లభించింది.

## హుజురాబాద్ చేనేత వస్త్రాలయము పోస్టర్ ఆవిష్కరణ

- **హుజురాబాద్ లో శ్రీ మార్కండేయ స్వామి మాలాధారణ దీక్షలకు భక్తులు కదలాలి.**




కరీంనగర్/హుజురాబాద్ /నవంబర్ 29/అక్షర న్యూస్:

హుజురాబాద్ పట్టణంలో శనివారం రోజున అఖిలభారత పద్మశాలి పురోహిత సంఘం మార్కండేయ స్వామి మాల ధారణ దీక్ష గురు స్వామి మార్గదర్శకులు పద్మ కులరత్న చిలుక నరసప్ప పద్మశాలి గురుస్వామి హుజురాబాద్ చేనేత సహకార సంఘంలో శ్రీ మార్కండేయ మాలధారణ దీక్షలో కొరకు ప్రచారంలో భాగంగా హుజురాబాద్ కు వచ్చినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .10/12 2025 నుండి 21/01/2026 వరకు మార్కండేయ స్వామి జన్మదినం వరకు మాలలు వేసుకొని దీక్షను విరివింప చేయాలి. శ్రీ మార్కండేయ స్వామి రథయాత్రతో ముగుస్తుందని అన్నారు.. ఇట్టి దీక్షలు స్త్రీలు పురుషులు, వయసు బేధం లేకుండా అన్ని కులంలో భక్తిలు పాల్గొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, ఉపాధ్యక్షులు వేముల యాదగిరి, సబ్బని రాజేంద్రవో, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, మోషం వెంకన్న, ఇప్పనపల్లి చంద్రశేఖర్, కుడికాల సాయి, మైయకంరాజగోపాల్, అక్కెన సమ్మయ్య, రాజు, చేనేత సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలోకి భారీ చేరికలు




కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 29/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డినియోజకవర్గం లిం గంపేట మండలం పోల్కంపేట్ గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం బిజెపిలోకి చేరారు ఎల్లారెడ్డి బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చి న్న రాజులు రాష్ట్ర నాయకులు పైడి ఎల్లా రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల ల క్ష్మారెడ్డి సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకు న్నారు పార్టీలోకి చేరిన వారిలో మేక మల్లే ష్ మంగలి నరేష్ తలారిరాజు తలారి నాగ రాజుబొల్లారంఅంజిబొల్లారంవెంకటిమహం కాళి రాజు ఉన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవీందర్ రావు మాజీ మంత్రి నే రెళ్ల ఆంజనేయులు అసెంబ్లీ కన్వీనర్ లింగ రావు జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ రాజ మోహన్ రెడ్డి స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాలకి షన్ లింగంపేట బీజేవైఎం మండల అధ్య క్షులు రజనీకాంత్ మండల ప్రధాన కార్య దర్శి ఆకుల విష్ణువర్ధన్ సీనియర్ నాయ కులు వడ్ల ఎల్లేశం తిరుమలనరేష్ దాసరి అనిల్ తదితరులు పాల్గొన్నారు

### డిసెంబర్ 31లోపే ఆసుపత్రి రిన్నోవేషన్

# పనులు పూర్తి చేయాలి.. ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





- **గోదావరిఖని (రామగుండం) ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

డిసెంబర్ 31 లోపే ఆసుపత్రి రిన్నోవేషన్ పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.శనివారం గోదావరిఖని (రామగుండం) ప్రభుత్వ ఆసుపత్రిని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని (రామగుండం) జనరల్ ఆసుపత్రిలో చేపట్టిన రినోవేషన్ పనులు డిసెంబర్ 31 నాటికి పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న క్రిటికల్ కేర్ భవనంలో అవసరమైన పరికరాలను త్వరగా తెప్పించుకొని సేవలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ , బ్లడ్ బ్యాంక్, సదరం బ్లాకు ను పరిశీలించారు. ఆసుపత్రి పాత భవనం వెనక సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు.అనంతరం రామగుండం మండలం మల్యాలపల్లి లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు.లిఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. అరుణ, ఆర్.ఎం.ఓ డాక్టర్ కృపా బాయ్, ఇంచార్జ్ ఆర్.ఎం.ఓ. డాక్టర్ రాజు, టి.ఎస్.ఎం.ఐ.డి.సి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులు కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి

- **రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు కుటుంబసభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఈరోజు ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఏ ఆర్ ఎస్ఐ ఫారికొద్దిన్, కమీషనరేట్ అర్మడ్ బెల్లంపల్లి ని పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతోపాటు జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనన్నారు. ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవ డంతోపాటు కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వారేనన్నారు. వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని కొనియాడారు. ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతోపాటు ఇప్పటి నుండి వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని సీపీ ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు దామోదర్ మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగంతోపాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నపిల్లల చేష్టలు మానుకో కౌశిక్ రెడ్డి

- **రానున్న రోజుల్లో నియోజకవర్గం ప్రజలే నీకు బుద్ధి చెబుతారు.**
- **హుజురాబాద్ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సలీం పాషా**



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 29/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామం చెక్ డాం విషయంలో బాంబులతో కూల్చి వేశారని హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణపై హుజురాబాద్ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సలీం పాషా మాట్లాడుతూ చిన్నపిల్లల చేష్టలు ఇంకా పోలేదా కౌశిక్ రెడ్డి మీకు ఒక ఎమ్మెల్యేగా హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం మాట్లాడు, ఇప్పటివరకు నియోజకవర్గానికి ఏం పనులు చేశావు పనులు చేయడం చేతకాదు కానీ అబద్ధపు ఆరోపణలు చేస్తూ నువ్వే దగ్గరుండి చూసినట్టు మాట్లాడుతున్నావ్ మరి మీకు తెలిస్తే నువ్వే వెళ్లి అధికారులకు చెప్పొచ్చు కదా, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇసుక మాఫియాను మొదలుపెట్టిన ప్రభుత్వం మీది ఇసుక మాఫియా మీద ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు బల్మూర్ వెంకట్ వందల లారీలను అడ్డుకొని ధర్నా చేసి ప్రశ్నించినందుకు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో బల్మూర్ వెంకట్ పై కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టించి అరెస్టు చేపిచ్చింది నువ్వు కాదా నీ గత ప్రభుత్వం కాదా, కౌశిక్ రెడ్డి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక మాఫియా గుండెల్లో గునపం గుచ్చుతూ ఇసుక మాఫియాని లేకుండా చేస్తూ ప్రజలకు సుపరి పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధపు మాటలు మాట్లాడుతూ టైంపాస్ చేస్తున్న మీకు రేపు ప్రజలే బుద్ధి చెప్తారు హుజురాబాద్ నియోజకవర్గంలో వొడితల ప్రణవ్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా వెళ్తుంది అని అన్నారు.




## పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ నేషనల్ కాన్ఫెడరేషన్ సమావేశానికి ఎన్టిపిసి రామగుండం బిఎంఎస్ నేతలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

స్మృతి వనంలోని బి.ఎన్. పాండే హాల్లో బి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ నేషనల్ కాన్ఫెడరేషన్ మూడు రోజుల సమావేశం శనివారం ప్రారంభమైంది. సమావేశంలో కొత్త లేబర్ కోడ్స్, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ)లో బి.ఎం.ఎస్ పాత్ర, పబ్లిక్ సెక్టార్ ప్రాధాన్యత వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బి.ఎం.ఎస్ అధ్యక్షురాలు హిరణ్మయి పాండే, బి.ఎం.ఎస్ ఎన్బీసీ ప్రతినిధులు సుంకరి మల్లేశం, రామ్నాథ్ గణేష్, పబ్లిక్ సెక్టార్ ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ వెంగళరావు, ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ పాల్గొన్నారు. రామగుండం బి.ఎం.ఎస్ తరఫున జనరల్ సెక్రటరీ సాగర్ రాజు, ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, అడిషనల్ జనరల్ సెక్రటరీ చల సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంజిత్ కుమార్ హాజరయ్యారు.పబ్లిక్ సెక్టార్ భవిష్యత్తు, కార్మికుల హక్కుల పరిరక్షణ, బి.ఎం.ఎస్ జాతీయ విధానాలపై ఈ సమావేశం కీలక నిర్ణయాలకు దారితీసే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశాలు అత్యంత కీలకంగా భావిస్తున్నారు. కార్మిక చట్టాల సవరణ నేపథ్యంలో జరుగుతున్న ఈ మీటింగ్ కు ప్రాధాన్యత ఉంది. దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థల నుంచి బిఎంఎస్ ముఖ్య నాయకులు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారు.

## మండల విద్యాధికారి పై ఆర్ జె డి కి ఫిర్యాదు

- పాఠాలు బోధించకుండా జీతం పొందుతున్న గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడి పై చర్యలకు వినతి.
- ఎంఈఓ కార్యాలయంలో విధుల పేరిట విద్యార్థులకు తీవ్ర అన్యాయం
- విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆర్ జె డి హామీ
- అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఎంఈఓ, ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకునేంత వరకు పోరాడుతా
- అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతా.
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్

కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 29/అక్షర న్యూస్:



మండల విద్యాధికారి తన కార్యాలయ అవసరాల కోసం ప్రభుత్వ ఉపాధ్యాయుడిని నియమించుకోవడం మరియు విద్యార్థులకు పాఠాలు చెప్పవలసిన ఉపాధ్యాయుడు ముఖ్యంగా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు పాఠాలు బోధించకుండా మండల విద్యాధికారి తో కుమ్మక్కై డిప్యుటేషన్ పేరిట ఎంఈఓ కార్యాలయంలో విధుల పేరిట టైంపాస్ చేస్తున్నాడని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్ జె డి) వరంగల్ కె సత్యనారాయణ రెడ్డి కి ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార దుర్వినియోగం కు పాల్పడుతూ తన కార్యాలయ అవసరాల కొరకు డిప్యూటేషన్ పేరిట బోధనేతర పనులకు ప్రభుత్వ ఉపాధ్యాయుడిని కేటాయించుకొని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తన ఇష్టానుసారంగా వ్యవహరించడం రాజా ద్రోహం కిందకు వస్తుంది అని మండిపడ్డారు ఎంఈఓ తో కుమ్మక్కైన ఉపాధ్యాయుడు సైతం తన బాధ్యతలను విస్మరించి విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. ఇలా చేయడం తప్పు అని తెలిసి కూడా ఆత్మ విమర్శ చేసుకోకుండా అన్యాయంగా జీతభత్యాలు పొందుతున్నాడని ఇట్టి విషయం తెలిసి కూడా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వీరికి జీతం బిల్లులు చేయడం ఎంతవరకు సమంజసం అని పాఠశాలకు రావాల్సిన ఉపాధ్యాయుడు రాకపోకపోవడంతో విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది అని తెలిసి కూడా సదురు పాఠశాల ఉపాధ్యాయుడు సైతం పట్టించుకోకపోవడం దారుణమైన చర్య తక్షణమే ఎంఈఓ ను, గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసి తగిన గుణపాఠం చెప్పాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. స్పందించిన ఆర్ జె డి విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వారి ఇరువురి పై చర్యలు తీసుకునేంత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## ప్రకృతి వనరులపై కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసరచన

- ఇసుకమాఫియాకు అండగా ప్రజాప్రతినిధులు
- గుంపుల చెక్ డ్యాంపై న్యాయవిచారణ చేపట్టాలి
- ఎండుతున్న పంటలు..రైతులకు భరోసానిచ్చేదెవరు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు సురేష్ రెడ్డి



పెద్దపల్లి టౌన్ నవంబర్ 29 అక్షరం న్యూస్

ప్రకృతి వనరులను దోచుకోవడంలో గత బిఆర్ఎస్ పార్టీ అవలంభించిన విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో మానేరువాగులో జరుగుతున్న అక్రమ ఇసుకదందాకు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయస్థానంలో పోరాటం చేశామని, తమవాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం సంబంధిత అధికారులకు రూ.50కోట్ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని తెలిపారు. ప్రస్తుతం కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉందన్నవారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇసుకదోపిడి మరింత పెరిగిందని విమర్శించారు. ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని, మానేరు పేరుచెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు.

### ఎవ్వరినీ వదిలిపెట్టం..

గుంపుల వద్ద చెక్ డ్యాం పేల్చివేసిన వారినెవ్వరినీ వదిలిపెట్టబోమని, న్యాయస్థానంలో దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. చెక్ డ్యాం పేల్చివేతపై న్యాయవిచారణ జరిపించడానికి ఎమ్మెల్యే విజయరమణారావు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. జిలెటిన్ స్టిక్స్ వినియోగించి పేల్చారని ఇరిగేషన్ అధికారులు లేదు నాణ్యతాలోపమని ప్రస్తుత ఎమ్మెల్యే, లేదు లేదు కాంగ్రెస్ నేతలే కూల్చారని బిఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. చెక్ డ్యామును పేల్చినట్టు ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రైతుల కంట కన్నీరు తూడిచేదెవరు..

చెక్ డ్యాము పేల్చివేయడం వల్ల వాగులో చుక్కనీరు లేకుండా పోయిందని, పంటలకు కావాల్సిన నీరులేక రైతులు కన్నీరుమున్నీరవుతున్నారన్న వారు రైతులకు నీరెక్కడినుండి తెస్తారని నిలదీశారు. రైతుల కంట కన్నీరు తూడిచేదెవరన్నారు. రూ.వందలకోట్లు పెట్టి నిర్మిస్తున్న చెక్ డ్యాములపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల తీవ్ర అసహనం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్ డ్యామును పేల్చిన వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు.

## బలమున్న ప్రతీ-చోటా పోటీచేసేందుకు సిపిఐ సిద్ధం

- సమిష్టి కృషితో సర్పంచి స్థానాలను కైవసం చేసుకుందాం
- ప్రతీస్తానం నుంచి నామినేషన్లు దాఖలు చేయండి
- ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టండి, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు జరుగుతున్నాయి
- నాలుగు మండలాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో దిశా, నిర్దేశం చేసిన ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్29/అక్షరం న్యూస్: నియోజకవర్గంలో రెండో, మూడోదఫా జరగనున్న సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలలో సమిష్టి కృషితో సర్పంచి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ శ్రేణులు సమాయత్తం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం టౌన్ల ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిట్టింగ్ స్థానాలను పదిలం చేసుకోవడంతోపాటు మరిన్ని స్థానాలు గెలుసుకునేందుకు కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి, విజయానికి ప్రతీ కార్యకర్త ప్రజాక్షేత్రానికి పరిమితంకావాలన్నారు. ప్రతీ స్థానం నుంచి పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలి అని ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, అందించిన సంక్షేమపథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇతర పార్టీలతో సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, బలమున్న ప్రతీచోటా పోటీచేసేందుకు సిద్ధం కావాలని కూనంనేని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.



## అధికార కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

- బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 29/ అక్షరంన్యూస్: అధికార కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలిందికాంగ్రెస్ పార్టీ నాయకులు పా ర్టీకి రాజీనామాచేసిమాజీఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో శనివారం బిఆర్ఎస్ లోకి చేరారు మాజీ ఎమ్మెల్యే సురేందర్ వా రిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాద రంగా ఆహ్వానించారు పార్టీలోకిచేరిన వారి లోసదాశివనగర్ గ్రామకాంగ్రెస్ పార్టీ నాయ కులు జోగిని ఎల్లయ్య ఆయన సతీమణి శ్రీ లతతోపాటుగ్రామమాజీ విడిసి అధ్యక్షుడు కుమ్మరిరాజయ్య జోనగామరవి మల్లమొళ్ల రాములింగరబోయిన హన్మాండ్లుఉన్నారు ఈసందర్భంగావారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి రావడాని కి అడ్డగోలుగా హామీలు ఇచ్చిఎన్నికల్లో ప్ర జల ఓట్లను దండుకొని గద్దనెక్కాక ప్రజల ను మోసంచేశారని అన్నారు గ్రామాలలోని ప్రజలుకాంగ్రెస్ పార్టీనినమ్మడంలేదనిమళ్ళీ కెసిఆర్ నాయకత్వాన్నే వారు కోరుకుంటు న్నారని అందుకే తాము బిఆర్ఎస్ పార్టీలో చేరామనిబిఆర్ఎస్ లో చేరడంఎంతోసం తో షంగా ఉందని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుం దని వారుధీమావ్యక్తం చేసారుఈ కార్యక్ర మంలో మాజీఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంట మండలనాయకులు మాజీ సీడీసీ చై ర్మన్ లింగారెడ్డి మాజీ ఎంపీపీ శివకుమార్ స్థానిక మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609